

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :336 31 శనివారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం



- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు
- భూముల విక్రయ నిధులతో అభివృద్ధి పనుల ప్రతిపాదన

మిగతా 2 లో

దేశం కష్టాల్లో ఉంటే
విపక్షాలకు సంతోషం..

ప్రధాని మోదీ తీవ్ర ఆరోపణలు..!



ఇరాన్ , అమెరికా యుద్ధంతో అంతర్జాతీయంగా సంక్షోభం నెలకొన్నదని, ఇలాంటి సమయంలో విపక్షాలు దేశంలో వదంతులు వ్యాప్తి చేస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. ప్రజల్లో భయాందోళన సృష్టించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గుజరాత్ లోని బనస్కాంత లో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్ 24వ విడత నిధులను విడుదలచేసిన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల చర్యలను ఖండించారు.దేశ ప్రజలంతా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే.. కొన్ని రాజకీయపర్టాలు మాత్రం దేశ ప్రగతిపట్ల అసంతృప్తిగా ఉన్నాయని ప్రధాని విమర్శించారు. దేశం ఇబ్బందుల్లోపడాలని వారు కోరుకుంటున్నారని ఆరోపించారు. గల్ఫ్ ఉద్రిక్తతల కారణంగా అనిశ్చిత పరిస్థితులుంటే ఎరువులు, గ్యాస్ కొరత గురించి వదంతులు వ్యాప్తిచేస్తున్నారని, ప్రజల్లో గందరగోళం సృష్టించి మోదీని దెబ్బతీయాలన్నది వారి ప్లాన్ అని మండిపడ్డారు.




02

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

బ్యాంకులను కాంగ్రెస్ సొంత సంస్థల్లా వాడుకుంది..

ఐడీబీఐ వాటాల విక్రయంపై రాహుల్‌కు నిర్మలా కౌంటర్



- ఐడీబీఐ వాటాల విక్రయాన్ని సమర్థించిన నిర్మలా సీతారామన్
- కాంగ్రెస్ హయాంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపణ
- మొండి బకాయిలపై గత ప్రభుత్వాలను విమర్శించిన మంత్రి
- రూ.25 వేల కోట్లకు పైగా మూలధన సాయం చేశామని వెల్లడి
- విక్రయ ప్రక్రియలో నిబంధనలు పాటించామని స్పష్టీకరణ

ఐడీబీఐ బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థించారు. ఈ విక్రయంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు ఆమె స్పందించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్యాంకులపై రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి, నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇప్పించాయని ఆరోపించారు.వాటి ఫలితంగానే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో భారీగా మొండి బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు.బ్యాంకులు, ఆర్థిక సంస్థలను కాంగ్రెస్ నేతలు తమ సొంత సంస్థల్లా వాడుకున్నారని నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తమకు నచ్చిన సంస్థలకు రుణాలు ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం..

మిగతా 2 లో

హిమాలయాల్లో ప్రకృతి ప్రకోపం..

అప్రమత్తమైన భారత సరిహద్దు జిల్లాలు



- భూటాన్‌లోని షింటాపు హిమ సరస్సు నుంచి ఉప్పొంగిన వరద నీరు
- ముందస్తు తరలింపుతో తప్పిన ప్రాణనష్టం
- బెంగాల్, అసోంలోని పలు జిల్లాలకు వరద హెచ్చరికలు
- సంకోశ్ నది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన యంత్రాంగం
- భూటాన్‌లో సాగునీటి వ్యవస్థ దెబ్బతినగా, రహదారిపైకి వరద వ్యర్థాలు

2 లో



ఐటీ, ఫార్మా షేర్ల జోరు..

వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- సెన్సెక్స్ 308.49 పాయింట్ల లాభం
- నిఫ్టీ 116.35 పాయింట్లు పెరిగి 23,053 వద్ద ముగింపు
- ట్రెంట్, ఇండిగో, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్
- మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీల్లో నష్టాలు

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిశాయి. శుక్రవారం ఐటీ, ఫార్మా రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి. అయితే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.బీఎస్ఈ సెన్సెక్స్ 308.49 పాయింట్లు (0.42 శాతం) పెరిగి 74,459.53 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 116.35 పాయింట్లు (0.51 శాతం) లాభపడి 23,053.10 వద్ద ముగిసింది. నిఫ్టీలో ట్రెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. నిఫ్టీలో ట్రెంట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ రంగంలో భారీ కంపెనీల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో దేశీయ మార్కెట్లు ఆసియా మార్కెట్లలో చాలా వాటి కంటే మెరుగైన పనితీరు కనబరిచాయి.

మిగతా 2 లో




ఇజ్రాయెల్‌లో హంగ్.. అనిశ్చితిలో నెతన్యాహు భవితవ్యం..

02

కింగ్ మేకర్లుగా అరబ్ పార్టీలు!

తుపాను ఎఫెక్ట్..

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో నిలిచిన రాకపోకలు



తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, ఒడిషాలో వర్షాలు దంచికొడు తున్నాయి. ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలతో ఏపీలోని మహేంద్ర తనయ నదికి భారీగా వరద వచ్చి చేరుతున్నది. వరద ప్రవాహంతో ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో పాతపట్నం-పర్లాకిమిడి చీన-326రూ రహదారిని అధికారులు మూసివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు బాహుదానది ఉగ్రరూపం దాల్చడంతో ఇచ్ఛాపురం మండలంలోని నదీ పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఓ వైపు అర్ధరాత్రి తుఫాన్ ప్రభావం.. మరోవైపు ఒడిశా ప్రభుత్వం భగలట్టీ డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో నదిలో వరద ఉద్ధృతి పెరిగి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందోమోనని భయాందోళ నలకు గురవుతున్నారు.అలాగే పంట పొలాలు నీట మునగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా, 16వ నంబర్ జాతీయ రహదారి పూర్తిగా జలమయం కావడంతో కోల్‌కతా నుంచి చెన్నై రాకపోకలు సాగించే లారీలు, బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

ప్రజావీక్షణం
దినపత్రిక

బ్యాంకులను కాంగ్రెస్ సొంత సంస్థల్లా వాడుకుంది..

ఐడీబీఐ వాటాల విక్రయంపై రాహుల్‌కు నిర్మలా కౌంటర్

మొదటిపేజీ తరువాయి

సంజయ్ గాంధీ వర్గానికి సంబంధమున్న సంస్థకు రుణాల విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని ఎస్‌బీఐ ఛైర్మన్ ఆర్.కె. తల్వార్‌ను పదవి నుంచి తొలగించిందని గుర్తుచేశారు. మారుతి సంస్థకు రుణాల విషయంలోనూ 'సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'పై సంజయ్ గాంధీ ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు.ఐడీబీఐ బ్యాంక్ గతంలో తీవ్ర సమస్యల్లో కూరుకుపోయిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. వీడియోకాన్, విన్‌సమ్, ఏబీజీ షిప్‌యార్డ్, కింగ్‌ఫిషర్ వంటి పెద్ద సంస్థలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిలుగా మారి బ్యాంకుకు భారీ నష్టాలు తెచ్చాయని తెలిపారు. ఈ సంస్థలకు కాంగ్రెస్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం వృత్తిపరమైన నిర్వహణ, జాగ్రత్తతో కూడిన రుణ విధానాలు, రూ. 25 వేల కోట్లకు పైగా మూలధన సాయం ద్వారా బ్యాంకును తిరిగి గాడిలో పెట్టిందని చెప్పారు. ఐడీబీఐ పునర్వ్యవస్థీకరణలో అన్ని నిబంధనలను పాటించామని స్పష్టం చేశారు.2024 ఫిబ్రవరిలో కేంద్రం విడుదల చేసిన భారత ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రంలో గత ప్రభుత్వాల హయాంలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకల వివరాలు ఉన్నాయని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో.. పలుకుబడి ఉన్నవారికి ఒక రకంగా, సామాన్యులకు మరో రకంగా బ్యాంకింగ్ సేవలు అందేవని విమర్శించారు.ఈ నెల 14న ఐడీబీఐ బ్యాంకులో 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు సుమారు రూ.53 వేల కోట్లకు విక్రయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది భారత బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిగా నిలవనుంది. ఈ నిర్ణయాన్ని రాహుల్ గాంధీ విమర్శిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వాలు బ్యాంకులను ఏర్పాటు చేస్తే, మోదీ ప్రభుత్వం వాటిని విక్రయిస్తోందని వ్యాఖ్యానించారు. ఐడీబీఐ ఉద్యోగులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

ఇజ్రాయెల్‌లో హంగ్.. అనిశ్చితిలో నెతన్యాహు భవితవ్యం.. కింగ్ మేకర్లుగా అరబ్ పార్టీలు!

మొదటిపేజీ తరువాయి

-ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ కూటమికీ రాని పూర్తి మెజారిటీ

-మ్యాజిక్ ఫిగర్ 61 సీట్లకు గాను 53 సీట్లకే పరిమితమైన నెతన్యాహు కూటమి

-19 సీట్లతో కింగ్ మేకర్లుగా మారిన అరబ్ పార్టీలు

-ప్రభుత్వ ఏర్పాటుకు విపక్షాల మంతనాలు

-ఫలితాలను తారుమారు చేశారంటూ అరబ్ పార్టీలపై నెతన్యాహు ఆరోపణలు

ఇజ్రాయెల్ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల తుది ఫలితాలు వెలువడగా, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లభించలేదు. దీంతో దేశంలో హంగ్ పార్లమెంట్ ఏర్పడింది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని రైట్-వింగ్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 61 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోవడంలో ఈ కూటమి విఫలమైంది. సెంట్రల్ ఎలక్షన్స్ కమిటీ గురువారం విడుదల చేసిన తుది గణాంకాల ప్రకారం.. నెతన్యాహు కూటమి 53 స్థానాలకే పరిమితమైంది. మరోవైపు, విపక్ష కూటమి 48 సీట్లు గెలుచుకుంది. ఈ నేపథ్యంలో 19 స్థానాలను కైవసం చేసుకున్న అరబ్ పార్టీలు ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకంగా, కింగ్ మేకర్లుగా అవతరించాయి. నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీ 27 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం మాత్రం కొరవడింది.ఈ ఎన్నికల ఫలితాలు నెతన్యాహు రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో పడేశాయి. ఒకవేళ ఆయన ప్రధాని పదవి కోల్పోతే, తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. దీర్ఘకాలంగా ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలపై విచారణ వేగవంతం కావడమే కాకుండా, 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడికి సంబంధించిన భద్రతా వైఫల్యాలపై కూడా అధికారిక దర్యాప్తు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ కారణాల వల్లే అధికారంలో కొనసాగేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ప్రభుత్వ ఏర్పాటుకు విపక్షాలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. నెతన్యాహు ప్రధాన ప్రత్యర్థి, మాజీ సైన్యాధిపతి గాడీ ఐసన్‌కోట్ కొన్ని షరతులతో అరబ్ పార్టీలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. పార్లమెంట్ స్పీకర్‌ను మార్చడంపై విపక్షాలు దృష్టి సారించాయి. ఈ విషయంపై చర్చించేందుకు విపక్ష కూటమి తమను సంప్రదించిందని, స్పీకర్ మార్పునకు తాము మద్దతిస్తామని అరబ్ నేత అహ్మద్ టిబి స్పష్టం చేశారు. మరోవైపు, ఎన్నికల ఫలితాలను అంగీకరించేందుకు నెతన్యాహు వర్గం సిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. విదేశీ సహాయంతో అరబ్ పార్టీలు ఎన్నికలను 'దొంగిలించాయని' నిరాధార ఆరోపణలు చేస్తోంది. అయితే, నెతన్యాహు తన ఓటమిని కప్పిపుచ్చుకునేందుకే అరబ్ జనాభాను లక్ష్యంగా చేసుకుని వారిని నిందిస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఒకవేళ ఏ కూటమీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతే, వచ్చే ఏడాది ఆరంభంలో ఇజ్రాయెల్‌లో మరోసారి ఎన్నికలు జరగడం ఖాయం.

మూసీ ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదు: రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ
మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మియాపూర్‌లో 550 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. మియాపూర్ భూముల విలువ సుమారు రూ.50 వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు.మియాపూర్ భూముల వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, ఆయన బంధువు దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌పై రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ భూ లావాదేవీల్లో లగ్జరీ కార్లు లంచంగా ఇచ్చారని, నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచే ఈ వ్యవహారంపై పోరాడుతున్నట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మియాపూర్ భూముల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఐఎంజీ భూములు, కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ అటవీ భూములు, మంచిరేవులలోని 143 ఎకరాలు సహా పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడినట్లు సీఎం వివరించారు. ఈ వ్యవహారాల్లో కేటీఆర్, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉందంటూ ఆరోపణలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భూముల అంశాలనూ ప్రస్తావించారు. పద్మాలయ స్టూడియోస్, లాంకో భూముల కేసులను అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పరిష్కరించలేదని కేసీఆర్, హరీశ్‌రావును ప్రశ్నించారు. హరీశ్‌రావు మామ హన్మంతరావుపై కూడా ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు చేశారు. ఇవన్నీ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలే. ప్రభుత్వ భూములను విక్రయించి వచ్చిన నిధులను విద్య, సాగునీరు, వైద్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. వనరుల సమీకరణ కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయ ప్రతిపాదనలను పరిశీలించి, ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తిస్తుందని తెలిపారు. మియాపూర్ తీర్పుపై కేసీఆర్, కేటీఆర్ స్పందించాలని, అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఐటీ, ఫార్మా షేర్ల జోరు.. వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ మార్కెట్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పెట్టుబడుల నుంచి కొంతమంది ఇన్వెస్టర్లు వైదొలగడం భారత ఐటీ షేర్లకు సానుకూలంగా మారింది. దీంతో టెక్నాలజీ కంపెనీల్లో మళ్లీ కొనుగోళ్లు పెరిగాయి. ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లలోనూ మంచి డిమాండ్ కనిపించింది. కంపెనీల ఆదాయ ఫలితాలు ఆశాజనకంగా ఉండటం, రక్షణాత్మక పెట్టుబడులపై ఆసక్తి పెరగడం ఈ రంగాలకు కలిసొచ్చిందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు.అయితే ప్రధాన సూచీలతో పోలిస్తే విస్తృత మార్కెట్లు వెనుకబడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.93 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.85 శాతం నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా లాభపడింది. ఫార్మా షేర్లలోనూ కొనుగోళ్లు కొనసాగాయి. మరోవైపు నిఫ్టీ కన్జ్యూమర్ డ్యూరబుల్స్ సూచీ అత్యధికంగా నష్టపోయింది. నిఫ్టీ 22,800 పైన కొనసాగినంతకాలం స్వల్పకాలిక ధోరణి సానుకూలంగానే ఉంటుందని నిపుణులు అంచనా వేశారు.

హిమాలయాల్లో ప్రకృతి ప్రకోపం..

మొదటిపేజీ తరువాయి

అప్రమత్తమైన భారత సరిహద్దు జిల్లాలు

హిమాలయాల్లో ప్రకృతి ప్రకోపం పొంచి ఉంది. భూటాన్‌లోని ఓ హిమ సరస్సు నుంచి ఒక్కసారిగా వరద నీరు ఉప్పొంగడంతో దిగువ ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది. ఈ ప్రభావం భారత్‌పైనా పడే ప్రమాదం ఉండటంతో పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాల్లోని పలు జిల్లాలను అప్రమత్తం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

భూటాన్‌లో ఒక్కసారిగా వరద

భూటాన్‌లోని వాయవ్య ప్రాంతం గాసా జిల్లాలో ఉన్న షింటాఫు హిమ సరస్సు వద్ద గురువారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. సరస్సు నుంచి ఉప్పొంగిన నీరు మో చు నది మీదుగా దిగువ ప్రాంతాలకు ప్రవహిస్తోంది. ఈ వరదల కారణంగా గాసా త్సాచు ప్రాంతంలోని సహజ వేడి నీటి బుగ్గల వద్ద సౌకర్యాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముందుగానే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించడంతో ప్రాణనష్టం జరగలేదు.

భారత్‌లోని జిల్లాలకు హెచ్చరిక

వరద నీరు భూటాన్‌లోని పునాఖా పట్టణానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీగాంగ్ ప్రాంతానికి చేరినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని భూటాన్ అధికారులు భారత్‌ను అప్రమత్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ కొండ ప్రాంతాలు, అలీపుర్‌దువార్, జల్‌పాయ్‌గురి జిల్లాలతో పాటు అసోంలోని ధుబ్రి జిల్లాలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నదీ తీర ప్రాంతాలపై నిఘా

భూటాన్‌లో వరదల ప్రభావం సంకోశ్ నదిపై పడే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్ జిల్లాలో నదీ తీర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోనూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ది.

ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయున్ని సన్మానించిన టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల కమిటీ..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని కోయిల్ సాగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ ఏ (ఇంగ్లీష్) టీచర్ రామకృష్ణారెడ్డి, ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఆయనను సన్మానించిన టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల శాఖ బృందం ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కే . శంకర్,మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి, తన ఉపాధ్యాయ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను గొప్ప బావి భారత పౌరులుగా , ఉన్నత ఉద్యోగస్తులుగా రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్దారని కొనీయాడారు . అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శి డి.కృష్ణ మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి, చాలా సౌమ్యుడని, మానవతా విలువల తెలిసిన వ్యక్తి అని, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాడని, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని కొనియాడారూ .ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ అజయ్ అదేవిధంగా ఇతర కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాచుపల్లిలో విందు విలాస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం..

ముఖ్య అతిథిగా చంద్రారెడ్డి

పటాన్ చేరు : అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన విందు విలాస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో నూతన వ్యాపార సంస్థలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. విందు విలాస్ రెస్టారెంట్ నిర్వాహకులు వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, రాజ్ గోపాల్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, దీననాథ్, రమేష్ రెడ్డి, నాగిరెడ్డి, సురేష్, రెస్టారెంట్ నిర్వాహకులు నవీన్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
31 శనివారం అక్టోబర్ 2026
3
www.prajaveekshanam.in

దీపావళి హోల్ సేల్ దుకాణంలో అగ్ని ప్రమాదం వల్ల వ్యక్తి చనిపోవడం పట్ల సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించండి

చిలకలూరిపేట తహసీల్దార్,అగ్ని మాపక అధికారికి ఉత్తర్వులు జారీ చేసిన ఆర్డిఓ



చిలకలూరిపేట : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

చిలకలూరిపేట లోని దీపావళి హోల్ సేల్ షాపుల అమ్మకాలపై ఇటీవల ఒక షాప్ తగలబడి ఒక మనిషి చనిపోవడం మరికొందరు క్షతగాత్రులు అవ్వటం గురించి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన నరసరావుపేట ఆర్డిఓ బాలకృష్ణ.ఈ మేరకు ఆయన ఈరోజు చిలకలూరిపేట తాహసిల్దార్ కు చిలకలూరిపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు చిలకలూరిపేట ఫైర్ ఆఫీసర్ కు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కు మూడు రోజుల్లో సమగ్రమైనటువంటి విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తరువు కాపీని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కు అందించారు.ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.....సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో దీపావళి మందుల షాపు యజమాని చనిపోవడం సిబ్బంది గాయపడటం తీవ్రమైన ఆందోళనకు గురిచేసిందని రేపు ఎన్నికల ఫలితాలు సందర్భంగా దీపావళి పండుగ సందర్భంగా వందలాది మంది వేలాదిమంది ఈ దీపావళి మందులు షాపులు దగ్గర గుమిగూడటం వలన అక్కడ ఏదైనా ప్రమాదం జరిగే అటువంటి అవకాశం ఉండటం, ఎక్కువమంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ నవతరం పార్టీ నుండి తగిన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశామని మూడు రోజుల్లో నివేదిక తప్పించుకొని వివరణ ఇస్తామని జిల్లా అధికారులు తెలియజేసినట్లు తెలిపారు వివరణ సంతృప్తికరంగా లేకపోతే దీనిపైన చిలకలూరిపేట తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు నవతరం పార్టీ నుండి సిద్ధమవుతున్నామని, న్యాయపరమైనటువంటి పోరాటానికి కూడా నవతరం పార్టీ నుండి సిద్ధమవుతున్నామని ప్రజల ప్రాణాలు కంటే ఇంకేది ముఖ్యం కాదని రావు సుబ్రహ్మణ్యం మీడియాకు వివరించారు. ఆర్డిఓ బాలకృష్ణ రాసిన లేఖను మీడియాకు నవతరం పార్టీ చిలకలూరిపేట కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు.తక్కువ కేజీలకు అనుమతి తీసుకొని ఎక్కువ స్టాక్ పెట్టి రిటైల్ సేల్స్ కూడా చేయడం వల్ల ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్ని అనుమతులు లేని దుకాణాలు కూడా ఓవర్ లోడ్ స్టాక్ పెట్టడం వల్ల ఇటువంటి అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్డీవో బాలకృష్ణ హామీ మేరకు మూడు రోజులు పాటు ఈ అంశం మీద నివేదిక కోసం ఎదురుచూసిన తర్వాత తదుపరి చర్యలకు నవతరం పార్టీ నుండి సిద్ధమవుతామని ఆయన ప్రకటించారు.


రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రి డ్యూనాంట్ కి నివాళులు అర్పించిన నారాయణ భట్టు

బాపట్ల : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ వర్ధంతి సందర్భంగా బాపట్ల ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.బాపట్లజిల్లా రెడ్ క్రాస్ కార్యాలయమందు డ్యూనాంట్ మహశయుని అంకితభావం , రెడ్ క్రాస్ ఉద్యమం ప్రారంభమైన భూమిక ను వివరిస్తూ జిల్లా చైర్మన్ నారాయణ భట్టు వివరించారు. డా. డి చంద్రశేఖర్ మాట్లాడుతూ.....మానవతా భావాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన త్యాగధనుడు హెన్రీ డ్యూనాంట్ అని ఆయన వర్ధంతి నాడు స్మరించుకుని ఆయన ఏర్పరచిన సూత్రాలను అనుసరించటమే నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లో రామశర్మ, ఈ సి సభ్యులు ఏలూరి హరిబాబు, యం సి సభ్యులు రమణబాబు, డాక్టర్ భువనేశ్వరీ, విజయ రాజు, నవనీతం, సి హెచ్ రాజేష్, ప్రియాంక, లావణ్య పాల్గొన్నారు.



భూత్పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చౌరస్తా లో బీఆర్ఎస్ ధర్నా...





ధర్నాలోపాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

భూత్పూర్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం భూత్పూర్ చౌరస్తా వద్ద బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేసినరు.దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూవర్షాలు లేక నష్టపోయిన రైతులకు మేలు జరగాలి అని ఆయన అన్నారు.ఎకరాకు యాభై వేల రూపాయలు పరిహారం అందించాలి అని ఆయన కోరారు .కరువు పరిస్థితులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు.భూత్పూర్ మండలం లో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది అని ఆయన తెలిపారు.భూత్పూర్ తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొత్తాన్ని కరువు జిల్లాగా ప్రకటించాలి అని ఆయన డిమాండ్ చేశారు.సీఎం సొంత జిల్లా ను పెద్ద మనసు చేసుకొని పరిహారం అందించాలి అని ఆయన కోరారు.యాసంగి లో సాగు చేయొద్దు..నీళ్ళు , కరెంట్ అడగొద్దు అంటున్నారు.మరీ వ్యవసాయం చేసుకునే వాళ్లు ఎట్లా బ్రతకాలి. అని ఆయన ప్రశ్నించారు.రైతులు వ్యవసాయం చేయొద్దు అంటున్నారు.అలాంటపుడు వారికి ఆర్థిక భరోసా కల్పించాలి. అని ఆయన కోరారు.కృష్ణా నీళ్లను ఒడిసి పట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. అని ఆయన ఆరో పించారు. జూరాల, కే ఎల్ ఐ ఆయకట్టులో పంటలు ఎండిపోయాయి. అని ఆయన తెలిపారు.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే ఈ దుస్థితి నెలకొంది. కాలంతో పాటు కాంగ్రెస్ వైఫల్యం వల్ల వచ్చిన కరువు ఇదిఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళకు బియ్యం సాయం

కర్లపాలెం : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కర్లపాలెం పంచాయితీ ఎంవిరాజుపాలెంకు చెందిన ఒక నిరుపేద వృద్ధ మహిళకు ఫౌండేషన్ ప్రెసిడెంట్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష 10 కేజీల బియ్యంను అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ.....పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం,నిత్యావసర సరుకులు,దుప్పట్లు,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా, షేక్ రియాజ్,బహదూర్ భాష, సయ్యద్ రఫీ,బెజ్జం వెంకటేశ్వర్లు,ఛాయిస్ కంపెనీ బాల ,ఆర్మీ బాజీ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజావిక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు.అలాగే మహిళలు ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి పల్లకి సేవ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సభ్యులకు పాల్గొన్నారు.

దళమెత్తిన కూటమి. దద్దరిల్లిన నందిగామ.

-పసుపు జెండాలతో పసుపుమయమైన పట్టణం.32 వార్డుల అభ్యర్థులతో భారీ ర్యాలీ. కూటమి బలప్రదర్శన

-ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సారథ్యంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం

నందిగామ, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం):



నందిగామ పట్టణంలో కూటమి నిర్వహించిన భారీ ఎన్నికల ప్రచార ర్యాలీ హోరెత్తించింది. ఎన్నికల ప్రచారం ముగింపు వేళ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తన బలాన్ని చాటుకునేలా శుక్రవారం నిర్వహించిన ఈ ర్యాలీ పట్టణంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. పసుపు జెండాలు, బైక్ ర్యాలీలు, మేళతాళాలు, డీజేలు, బాణసంచా మోతలతో నందిగామ ప్రధాన వీధులు మార్మోగాయి.కూటమి కార్యాలయం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ మెయిన్ బజార్ మీదుగా రైతుపేట వరకు కొనసాగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథిగా పాల్గొనగా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సారథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్‌తో పాటు 32 వార్డుల కూటమి అభ్యర్థులు ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. ఆయా వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో బైక్‌లపై తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని కూటమి ఐక్యతను చాటారు.ర్యాలీ సాగిన మార్గమంతా పసుపు జెండాలు రెపరెపలాడగా, భారీగా తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలతో పట్టణంలో సందడి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ బలప్రదర్శన కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి అంటే.శాఖమూరి అంటే అభివృద్ధి" అంటూ చైర్‌పర్సన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్‌తో పాటు 32 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ భారీ ప్రచార ర్యాలీతో నందిగామలో ఎన్నికల సందడి తారస్థాయికి చేరింది. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వార్డుల అభ్యర్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామానికి చెందిన ఉప్పరి ఉదయశ్రీ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు, వారి చికిత్స నిమిత్తం రెండో సారి నిమ్స్ ఆస్పత్రికి 3,00,000 లక్షల రూపాయల ఎల్ ఓ సి కాపీని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , స్థానిక సర్పంచ్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



నడి రోడ్డుపైనే పార్కింగ్ లు..

పట్టించుకోని పోలీసులు..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ ఏరియాలో ఫ్లైఓవర్ దిగే వద్ద ఆటోలు రోడ్డుపై ఆపడం వలన ప్రయాణికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు.ఈ విషయమై అధికారులకు పోలీసులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆటో యజమానులకు ఎన్ని సార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీసులు కొత్త బస్టాండ్ ఏరియా సమీపంలో రోడ్డుపై ఆటోలు నిలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పనులను పరిశీలించిన అధికారులు..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా విక్షణం

మండల పరిధిలోనిగురకొండ గ్రామంలో 53 సర్వే నెంబర్లు పాంపండు పనులు జరుగుతుండగా శుక్రవారం విజిట్ చేయడానికి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మరియు ఏఈ ఆర్డబ్ల్యూఎస్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ గ్రామ సర్పంచ్ సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు పంపండు పనులను విజిట్ చేసి కూలీలతో మాట్లాడి వారికి కూలి సక్రమంగా వస్తునవా లేదా అడగగా కూలీలు వస్తున్నవి అన్ని చేపినారు అందరికి గడ్డపారాలు, గంపలు పారలు ఉన్నావా అంటే ఉన్నవి అన్ని తెలిపారు. అదేవిదంగా స్మశాన వాటిక దగ్గర బోరు రీఛార్జ్ పనులను ఏయ్ ఆర్డబ్ల్యూఎస్ ఎంపీడీవో గ్రామ సర్పంచ్ మార్కింగ్ ఇవ్వడం జరిగింది. స్మశాన వాటిక దగ్గర ఉన్న బోరులో నీళ్లు తక్కువగా ఉన్నందున రీఛార్జ్ పనులను ప్రారంభించడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి చిన్నమ్మఉషనప్ప వార్డ్ మెంబెర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ముడా నిధుల్లో
ఎక్కువ శాతం తాగునీటి అవసరాలకే కేటాయింపు...
ఎమ్మెల్యే జియంఆర్

దేవరకద్ర,అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

ఎల్ ని నోను ఎదుర్కొనేందుకు ముడ నిధుల్లో ఎక్కువ శాతం తాగునీటి అవసరాలకే ఎక్కువ నిధులు కేటాయించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ముడా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సమావేశంలో సహచర ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ చైర్మన్ మమత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం, ఎల్ నినో పరిస్థితుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ముడా నిధుల్లో ఎక్కువ శాతం నిధులను తాగునీటి అవసరాల కోసం వినియోగించాలని సమావేశంలో అందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.
అనంతరం మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. రాబోయే వేసవి కాలంలో ఎల్ నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముడా నిధుల్లో ఎక్కువ శాతం నిధులను ఎల్ నినో పరిస్థితులు ఎదుర్కొనేందుకు మరియు



తాగునీటి అవసరాలకు కేటాయించాలని సమావేశంలో అందరం కలిసి తీర్మానించామనిఆయన తెలిపారు. అలాగే కరువు మండలాల ప్రకటన అంశంపై ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కరువు వంటి రైతులకు సంబంధించిన కీలక అంశాల్లో కూడా రాజకీయాలకు పాల్పడటం అనైతికమనిఆయన అన్నారు.ప్రభుత్వం కరువు మండలాల జాబితాను విడుదల చేసిన వెంటనే తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, భూత్పూర్ మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించేలా అవసరమైన నివేదికలు పంపించాలని కోరినట్లుఆయన తెలిపారు.కొన్ని సాంకేతిక కారణాలు, పొరపాట్ల వల్ల భూత్పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే ప్రక్రియలో జాప్యం జరిగిందనిఆయన వివరించారు.ఇప్పటికే భూత్పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ కుషూబా గుప్త, ప్రభుత్వానికి నివేదిక అందజేశారని, త్వరలో భూత్పూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటిస్తూ జీవో విడుదల కానున్నట్లుఆయన తెలిపారు.ఈ విషయం తెలిసి, రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు.

టి. నర్సాపురం మండల రాజకీయాల్లో
సరికొత్త జోరు..
వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ మొదటి అభ్యర్థిగా నాయుడు సాయి పోటీ!

-గత ప్రభుత్వ పాలనా ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం..
-వైయస్సార్‌సీపీ అభ్యర్థి నాయుడు సాయిని భారీ మెజారిటీతో గెలిపించండి: దేవరపల్లి సీతారామ ప్రసాద్ పిలుపు

టీ. నర్సాపురం అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పరిధిలోని ప్రతిష్టాత్మకమైన టి. నర్సాపురం మండలంలో స్థానిక ఎన్నికల రాజకీయం మారింత వేగంగా మారింది. ప్రస్తుతం రాష్ట్రంలో వైయస్సార్‌సీపీ అధికారంలో లేనప్పటికీ, గతాన్ని గుర్తుచేసుకుంటూ పార్టీ శ్రేణులు ఏమాత్రం ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజల కోసం పోరాడేందుకు సిద్ధమవుతున్నాయి. గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా, మండలంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో మండల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్‌సీపీ) తరపున ఎంపీటీసీ మొదటి స్థానానికి ఒక సమర్థురాలైన మహిళా అభ్యర్థి బరిలోకి దిగారు. వైయస్సార్‌సీపీ తరపున ఎంపీటీసీ మొదటి అభ్యర్థిగా నాయుడు సాయి పోటీ చేస్తుండటంతో స్థానిక రాజకీయాల్లో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది.ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దేవరపల్లి సీతారామ ప్రసాద్ ప్రత్యేకంగా మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “గతంలో మన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి, ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయి. ఆనాడు జరిగిన అభివృద్ధే మనకు శ్రీరామరక్ష. ప్రస్తుతం మనం అధికారంలో లేకపోయినా ప్రజల హక్కుల కోసం, స్థానిక అభివృద్ధి కోసం పోరాడవలసిన బాధ్యత మనపై ఉంది” అని స్పష్టం చేశారు. అభ్యర్థి నాయుడు సాయిని అత్యధిక, భారీ మెజారిటీతో గెలిపించి పార్టీ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.అలాగే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ అందిన సంక్షేమ ఫలాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని, అదే ధీమాతో ఈ ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నామని నాయకులు స్పష్టం చేశారు.
అంతేకాకుండా పార్టీ అధికారంలో లేనప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికలను సవాల్‌గా తీసుకుని వైయస్సార్‌సీపీ



శ్రేణులు ముందుకు వెళ్తున్నాయి. ప్రజా సమస్యలపై గళం విప్పడానికి సమర్థులైన నాయకుల అవసరం ఎంతైనా ఉందని దేవరపల్లి సీతారామ ప్రసాద్ పేర్కొన్నారు.రాజకీయాల్లో ఒడుదొడుకులు ఎదురైనా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, ఎంపీటీసీ మొదటి అభ్యర్థిగా నాయుడు సాయిని బరిలోకి దించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సమస్యలపై ఆమెకు ఉన్న అవగాహన ప్రచారంలో కలిసొస్తోంది అని తెలిపారు.టి. నర్సాపురం మండలంలోని ప్రతీ గ్రామంలోనూ నాయుడు సాయికి ఓటర్ల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన మంచిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఎంపీటీసీ మొదటి అభ్యర్థి అయినా నాయుడు సాయి హామీ ఇస్తున్నారు. సీనియర్ నాయకులు దేవరపల్లి సీతారామ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రచారం వైయస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది.“గతంలో మన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏవిధంగా సంక్షేమం అందించామో, అదే స్ఫూర్తితో ఇప్పుడు ప్రజల వెంటే ఉండి వారి సమస్యల కోసం పోరాడతాం. వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ మొదటి అభ్యర్థిగా బరిలో ఉన్న నాయుడు సాయిని ప్రతి ఒక్కరూ భారీ మెజారిటీతో గెలిపించి, మన పార్టీ బలమేంటో మరోసారి నిరూపించాలి.”అంటూ దేవరపల్లి సీతారామ ప్రసాద్, వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల్లో నాయుడు సాయి ఘన విజయం సాధించడం ద్వారా టి. నర్సాపురం మండలంలో వైయస్సార్‌సీపీ సత్తా చాటాలని,వైస్సార్సీపీ పార్టీ జెండాను మరోసారి సగర్వంగా ఎగరవేయాలని పార్టీ శ్రేణులు గట్టి పట్టుదలతో ఉన్నాయి.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
31 శనివారం అక్టోబర్ 2026
5
www.prajaveekshanam.in

పేదల పెన్నిధి రాజేశ్వర్ రెడ్డి సేవలు అజరామరం..

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..





దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

పేదల పాలిట పెన్నిధిగా, ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనంగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎన్. రాజేశ్వర్ రెడ్డి,అందించిన సేవలు అజరామరమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎన్. రాజేశ్వర్ రెడ్డి,15వ వర్ధంతి సందర్భంగా నగరంలోని గడియారం చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రజాసేవను, ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,స్వర్గీయ రాజేశ్వర్ రెడ్డి తో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కూడా ఆయన ఆశీస్సులు తనకు లభించాయనిఆయన తెలిపారు. రాజేశ్వర్ రెడ్డి, పార్టీ భేదాలు చూడకుండా ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించే గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడని కొనియాడారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమని భావిస్తూ, ప్రతిపక్ష నాయకులను శత్రువులుగా కాకుండా రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే చూసేవారని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని వెళ్లే ఆయన నైజం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమనిఆయన అన్నారు.
గతంలో అనేక సంఘాలకు అధ్యక్షుడిగా వ్యవహరించిన రాజేశ్వర్ రెడ్డి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారనిఆయన తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ, సమాజంలో తనదైన ముద్ర వేసిన ఆయన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలనిఆయన పిలుపునిచ్చారు. వారు చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ, పేదలు మరియు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రశాంత్, ముజీబ్, రమేష్ రెడ్డి నాయకులు రమేష్ యాదవ్, గోవింద్ యాదవ్ , పటేల్ శ్రీనివాస్ రెడ్డి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కౌకుంట్ల మండల కేంద్రం కాలేదు..

ఎమ్మెల్యే జీఎంఆర్..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజావి క్షణం



గత ప్రభుత్వం కౌకుంట్లను మండల కేంద్రంగా ప్రకటించి చేతులు దులుపుకున్నదని కనీసం గెజిట్‌లో కూడా చేర్చలేదు అని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెలు చెల్లించక తాళాలు వేసే పరిస్థితి తెచ్చిన గత ప్రభుత్వం అని ఆయన అన్నారు. కౌకుంట్ల మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, మండల సమీకృత కార్యాలయ సముదాయం (మండల కాంప్లెక్స్), రహదారులు, బ్రిడ్జిల నిర్మాణాలకు భారీగా నిధులు కేటాయింపు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని శుక్రవారం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మరియు వేరుశనగ విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేసినరు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కౌకుంట్ల మండలాన్ని కేవలం పేరుకే మండల కేంద్రంగా ప్రకటించిందని, కనీసం మండల ప్రకటనను గెజిట్‌లో కూడా పొందుపరచలేదని, ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ వంటి కీలక ప్రభుత్వ కార్యాలయాలను సైతం ఏర్పాటు చేయలేదనిఆయన అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెలు చెల్లించకపోవడంతో కార్యాలయాలకు తాళాలు వేసే పరిస్థితి ఏర్పడిందనిఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ప్రభుత్వ సేవల్లో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ కార్యాలయాల అద్దెలను సైతం తమ ప్రభుత్వమే చెల్లించిందనిఆయన స్పష్టం చేశారు.కౌకుంట్ల మండలంలో చేపట్టనున్న ప్రధాన అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం -- రూ.11 కోట్ల 92 లక్షలు. కౌకుంట్ల మండల సమీకృత కార్యాలయ సముదాయం (మండల కాంప్లెక్స్) -- రూ.2 కోట్ల 50 లక్షలు ఎన్ హెచ్ -44 నుంచి ఇస్రంపల్లి, పెద్ద మునగాలచేడ్ మీదుగా కౌకుంట్ల వరకు రహదారి, హైలబ్ నిర్మాణం -- రూ.35 కోట్లు. వెంకంపల్లి-- రేకులంపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం -- రూ.1 కోటి 80 లక్షలు. కౌకుంట్ల-- కాంప్లెక్స్ నిర్మాణం వల్ల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకే సముదాయంలో అందుబాటులోకి తీసుకొస్తావనిఆయన అన్నారు.అదేవిధంగా మినిగోనిపల్లి నుంచి కురుమూర్తి స్వామి దేవస్థానం వరకు, అక్కడి నుంచి వెంకంపల్లి, పేరూరు, ముత్యాలంపల్లి మీదుగా వర్నే వరకు రూ.103 కోట్ల 54 లక్షల రూపాయల నిధులతో డబుల్ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేసుకున్నామని,ఆయన చెప్పారు.ఈ డబుల్ రోడ్డు నిర్మాణం వల్ల ముచ్చింతల, అప్పంపల్లి, దాసరిపల్లి, తిరుమలపూర్, వెంకంపల్లి, పేరూరు గ్రామాలకు డబుల్ రోడ్డు సదుపాయం అందుబాటులోకి రానుందనిఆయన తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కౌకుంట్ల మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించలేదని, మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మొదటి విడతలో కౌకుంట్ల మండలానికి 232 ఇండ్లు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.గతంలో నిర్లక్ష్యానికి గురైన కౌకుంట్ల మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందని, ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే జియంఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి అండగా ఉంటూ మరోసారి దీవించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.అలాగే దేవరకద్ర సింగల్ విండో చైర్మన్ గా అరవింద్ కుమార్ రెడ్డి, పేరును ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కిషన్ రావు, సర్పంచ్ నరేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య, అధికారులు కార్యకర్తలు మహిళలు రైతులు పాల్గొన్నారు.

మండపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెర

"చరిత్ర తిరగరాయండి"

-నవతరం పార్టీ చైర్మన్ అభ్యర్థి నందికోళ్ల రాజు భావోద్వేగ పిలుపు

మండపేట : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వానికి నేటితో తెరపడనుండటంతో మండపేట పురపాలక సంఘ పరిధిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రచార ఆఖరి రోజున నవతరం పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి నందికోళ్ల రాజు ఓటర్లను ఉద్దేశించి ఒక భావోద్వేగ ప్రకటన విడుదల చేశారు.మండపేట ప్రజానీకానికి తన నమస్కారాలు తెలియజేస్తూ, మీ ఇంటి బిడ్డగా,అందరికీ సుపరిచితుడిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన మాట ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....."అంగవైకల్యం శరీరానికే కానీ నా ఆశయానికి కాదు" అని స్పష్టం చేశారు.దివ్యాంగుడనైనప్పటికీ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ,మండపేట సమగ్ర అభివృద్ధి కోసం శ్రమించడమే ధ్యేయంగా బరిలోకి దిగానని చెప్పారు. ఎన్నికల గుర్తు అయిన "కొబ్బరికాయ" పై ఓటు వేసి, ప్రతి ఒక్కరూ తనను పేరుపేరునా గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.మండపేట ప్రజల తీర్పు రాష్ట్ర ప్రభుత్వం ఆశ్చర్యపోయేలా ఉండాలని,సరికొత్త నాయకత్వానికి పట్టం కట్టి మండపేట చరిత్రను తిరగరాయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల ప్రేమాభిమానాలు,దీవెనలతో ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తాననే నమ్మకాన్ని ఆయన వ్యక్తపరిచారు.ఇచ్చిన మాట తప్పకుండా మండపేట అభివృద్ధి కొరకై నిరంతరం శ్రమిస్తానని నందికోళ్ల రాజు స్పష్టం చేశారు.



బాపట నియోజకవరంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

బాపట్ల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పిట్టలవానిపాలెం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన అల్లూరు, అలాకాపురం, పోతనకట్టవారిపాలెం, ఖాజీపాలెం, మరియు పిట్టువారిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమికి మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు,రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జెడ్పిటీసి కూటమి అభ్యర్థి అష్టల్, ఎంపిపి అభ్యర్థి లక్ష్మంరాజు ఆది లక్ష్మి వెంకటపతిరాజు, అల్లూరు ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి గున్నం సముద్రాలు గారు, ఖాజీపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి దండు శ్రీనివాస రాజు , పిట్టువారిపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి పమిడిబోయిన వసంత లక్ష్మి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




ప్రజావీక్షణం
దినపత్రిక

ఘనంగాఆల రఘుపతి రెడ్డి ఘన నివాళులు....

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, తండ్రి స్వర్గీయ ఆల రఘుపతి రెడ్డి, వర్ధంతి సందర్భంగా శుక్రవారం భూత్పూర్ మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నివాళులర్పించనరు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు,కుటుంబ సభ్యులు అన్నసాగర్ గ్రామస్థులు పాల్గొని స్వర్గీయ ఆల రఘుపతి రెడ్డి,కి నివాళులర్పించారు.



గుంతలుగా మారిన రహదారికి మరమ్మత్తులు చేయండి

బాపట్ల : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)



బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల మండలం హైదర్ పేట నుండి పేరలి వెళ్లే రహదారి లో సమ్మెట వారి పాలెం పంచాయితీ శీలం వారి పాలెం ప్రాథమిక పాఠశాల దగ్గర గత కొద్ది రోజుల క్రితం అర్ధరాత్రి జెసిబి తీసుకొచ్చి రోడ్డు పగలగొట్టి కొంతమంది రైతులు పైపులు వేసుకున్నారని,ఆ తర్వాత మట్టిని పై పైన వేశారని,దీని వల్ల రోడ్డు గుంతలు గుంతలుగా మారి వర్షం పడినప్పుడు బాగా ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.పాఠశాల పిల్లలకు, ప్రయాణికులకు,ఆటోలకు, బాపట్ల పట్టణానికి కి వెళ్లే వాళ్లకు బాగా ఇబ్బంది ఉందని,వెంటనే అధికారులు స్పందించాలని కోరుకుంటున్నామని టీడీపీ నాయకులు షేక్ సుభాని అన్నారు.లేకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రేచర్ల గ్రామంలో డెంగ్యూ, మలేరియా నివారణపై విస్తృత అవగాహన:

మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.ఏ. ప్రసాద్

-అర్నాబ్ తుఫాను నేపథ్యంలో ముందస్తు చర్యలు

-రేచర్ల గ్రామంలో 'ఫ్రైడే - డ్రై డే' తనిఖీలు

- గ్రామాల్లో ప్రత్యేక సర్వే టీంల ఏర్పాటు

- జ్వరాల నియంత్రణకు రంగంలోకి వైద్య సిబ్బంది

-లార్వా నిర్మూలనకు యాంటీ లార్వాల్ ఆపరేషన్, ఫాగ్గింగ్, క్లోరినేషన్

చింతలపూడి అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)



వర్షాకాలం మరియు ప్రకృతి వైపరీత్యాల వేళ ప్రజలను ప్రాణాంతక కీటక జనిత వ్యాధుల నుంచి రక్షించడమే లక్ష్యంగా చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారులు ముందస్తు చర్యలను ముమ్మరం చేశారు. ఇటీవల సంభవించిన 'అర్నాబ్' తుఫాను అనంతరం ప్రజారోగ్యానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ పరిధిలోని అన్ని సచివాలయాలు, ప్రభుత్వ వసతి గృహాలు (హాస్టల్స్), కళాశాలలు, హైస్కూల్ విద్యార్థులకు మరియు సంచార జాతుల ప్రజలకు కీటక జనిత వ్యాధుల నివారణపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.ఏ. ప్రసాద్ అధికారికంగా వెల్లడించారు.తుఫాను ప్రభావంతో వర్షపు నీరు నిలిచిపోయి దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యుల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో ఇంటింటా తిరిగి జ్వరాలను గుర్తించి, సకాలంలో వైద్యం అందించేందుకు ప్రత్యేక సర్వే టీంలను రంగంలోకి దించినట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే వ్యాధుల మూలాలను తుదముట్టించేందుకు లార్వా నిర్మూలన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యాంటీ లార్వాల్ ఆపరేషన్ నిర్వహించడం, ఫాగ్గింగ్ చేయడం, వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం, తాగునీటి మూలాల వద్ద క్లోరినేషన్ చేయడం వంటి పనులు వేగవంతం చేశామన్నారు. అంతేకాకుండా, గ్రామాల్లోని అపరిశుభ్ర ప్రాంతాలు మరియు మురుగు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత మండల అభివృద్ధి అధికారులతో (ఎంపీడీఓ) ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు ఆయన వివరించారు.కీటక జనిత వ్యాధుల నివారణలో భాగంగా శుక్రవారం ఎర్రగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ) పరిధిలోని రేచర్ల గ్రామంలో నిర్వహించిన 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.ఏ. ప్రసాద్ స్వయంగా పరిశీలించారు. గ్రామాల్లో పరిసరాల శుభ్రత ప్రాముఖ్యతను, నిలిచిపోయిన నీటిలో దోమల ఉత్పత్తిని అరికట్టే విధానాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వస్తాయి? వాటి బారిన పడకుండా విద్యార్థులు, యువత ఎలాంటి వ్యక్తిగత శుభ్రత పాటించాలి? ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో నీటి కుండీలు, టైర్లు, కొబ్బరి బోండాలు లేకుండా చూసి, 'డ్రై డే'ను ప్రతి వారం ఒక బాధ్యతగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఏలు యు. రాజారావు, విజయలక్ష్మి, లిల్లీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఏలూరు జిల్లాలో హోరాహోరీగా వైయస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం..

కాంగ్రెస్ వచ్చే... కరువు తెచ్చే..

నిరు లేక ఎండిపోయిన వరి పంటలు..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా విక్షణం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది... కరువు తెచ్చింది అని.. బారస నాయకులు రైతులు అంటున్నారు. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన కురువ శివ అనే రైతు తన వ్యవసాయ పొలంలో నాలుగు ఎకరాల్లో పెట్టుబడులు పెట్టి వరి పంటలు వేసుకున్నారు. దాని తగ్గట్టు నీరు లేకపోవడంతో తాను వేసిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బారాస నాయకులు గుంతపల్లి ఆంజనేయులు, కార్యకర్తలు శివకు సంబంధించిన వ్యవసాయ పొలాన్ని శుక్రవారం సందర్శించారు. ఎలి నీనో ప్రభావంతో ఈసారి సక్రమంగా వర్షాలు లేకపోవడంతో రైతులు వేసుకున్న పంటలు కూడా పూర్తిగా ఎండిపోవడం జరిగింది. బోర్లు ఉన్నా కూడా పంటకు సరిపడు నీరు రావడంలేదని ఆ రైతు దిగులు చెందుతున్నారు. ఈసారి కరువు విల య తాండవం చేస్తున్నదని దానివలన రైతులు ఏమి పంటలు వేసుకోవాలో అర్థం కాక అయోమయంలో పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన వరి పంటలకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



దూసుకెళ్తున్న నేతలు!





పెరికేగూడెంలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన కైకలూరు ఎక్స్ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు

మండవల్లి, అక్టోబర్ 30:(ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో, ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తూ తమ సత్తా చాటుతున్నాయి. ఇందులో భాగంగా ఏలూరు జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మండవల్లి మండలంలో పర్యటించి ఎన్నికల ప్రచార కార్యక్రమాలను హోరెత్తించారు. పార్టీ అధినేత ఆశయాలను, స్థానిక అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన ప్రతి నిమిషం శ్రమిస్తూ, కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు.ఈ ఎన్నికల ప్రచార పర్యటనలో భాగంగా, మండవల్లి మండల జడ్పిటిసి అభ్యర్థి చేబోయిన శ్రీనివాసులు (వీర్రాజు శ్రీను) విజయమే ధ్యేయంగా డిఎన్ ఆర్ ప్రచారంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటికీ తిరుగుతూ అనుసరించాల్సిన వ్యూహాలపై స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల వద్దకు వెళ్లి వైయస్సార్‌సీపీ అభ్యర్థుల బలాన్ని వివరిస్తూ, స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపు ఎందుకు అవసరమో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.ఈ ఉత్సాహాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ.. మండవల్లి మండల పరిధిలోని పెరికేగూడెం గ్రామంలో వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి పిండి సామ్రాజ్యంతో కలిసి డిఎన్ ఆర్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి గుమ్మం తొక్కి, ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యల గురించి చర్చించారు. వైయస్సార్‌సీపీ హయాంలో అందుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా జరిగిన భారీ జనసందోహ సమావేశంలో మరియు కార్నర్ మీటింగ్‌లలో డిఎన్ ఆర్ ప్రసంగిస్తూ ఉద్వేగభరితంగా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న వైయస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ అత్యంత చైతన్యంతో వ్యవహరించి, మనందరికీ సుపరిచితమైన, అభివృద్ధికి ప్రతీక అయిన 'ఫ్యాన్' గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. పెరికేగూడెం ఎంపీటీసీ అభ్యర్థి పిండి సామ్రాజ్యం, మండవల్లి జడ్పిటిసి అభ్యర్థి చేబోయిన శ్రీనివాసులును చారిత్రాత్మకమైన, ఎన్నడూ లేనివిధంగా అఖండ మెజారిటీతో భారీ తేడాతో గెలిపించి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

డిఎన్ ఆర్ రాకతో మండవల్లి మండలంలో, ముఖ్యంగా పెరికేగూడెంలో వైయస్సార్‌సీపీ శ్రేణుల్లో చెప్పలేనంతటి ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, వైయస్సార్‌సీపీ వీరాభిమానులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో కదలివచ్చారు. "వైయస్సార్‌సీపీ వర్ధిల్లాలి.. డి ఎన్ ఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.. ఫ్యాన్ గుర్తు సరికొత్త చరిత్ర సృష్టించాలి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పెరికేగూడెం వీధులు మార్మోగాయి. ఎన్నికల బరిలో వైయస్సార్‌సీపీ దూకుడు చూస్తుంటే పార్టీ విజయం తథ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

31 శనివారం అక్టోబర్ 2026 | 7 | www.prajaveekshanam.in

కూటమి గెలుపే లక్ష్యం గా పోలవరం నియోజకవర్గం లో

ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి నాయకులు





-ఎంపీటీసీగా పోడియం మునీంద్ర రామ్ కుమార్ (గ్లాస్ గుర్తు), జడ్పీటీసీగా కూరపాటి సుజాత (సైకిల్ గుర్తు) ఘనవిజయమే లక్ష్యంగా భారీ ప్రచారం

-రికార్డు స్థాయి మెజారిటీతో కూటమి అభ్యర్థులు గెలవడం తథ్యమని ధీమా వ్యక్తం చేసిన కాల్నిడీ రాంబాబు

టి. నర్సాపురం మండలం అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని టీ. నర్సాపురం మండలంలో కూటమి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏపీగుంట పంచాయతీ పరిధిలో ఎన్నికల పోరు రసవత్తరంగా మారడంతో, అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నేతలు ప్రచారాన్ని హోరెత్తించారు.

ఈ ఎన్నికల్లో ఏపీగుంట పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్న పోడియం మునీంద్ర రామ్ కుమార్ అలాగే జడ్పీటీసీ అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై బరిలో నిలిచిన కూరపాటి సుజాతల ఘనవిజయమే లక్ష్యంగా కూటమి శ్రేణులు గ్రామాల్లో అడుగుపెట్టాయి. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అఖండ మెజారిటీతో రికార్డు విజయం సాధిస్తాం: కాల్నిడీ రాంబాబు ఈ సందర్భంగా ప్రముఖ కూటమి నాయకులు కాల్నిడీ రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. టీ. నర్సాపురం మండలంలో కూటమి అభ్యర్థులు అఖండ భారీ మెజారిటీతో రికార్డు స్థాయిలో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే కూటమి గెలుపు లాంఛనమేనని స్పష్టం చేశారు.కలిసికట్టుగా ముందుకు సాగుతున్న త్రిపక్ష పార్టీలు: ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ గెలుపునకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాల్నిడీ వెంకటరత్నం, కాల్నిడీ నారాయణరావు, కాల్నిడీ సత్తిబాబు, నాయుడు, కాల్నిడీ వాసు, జబ్బ నాగరాజు, జిల్లా శివరామకృష్ణ, శ్రీరాములు, సాధనల బూసీ బాబు, చింతలపూడి నవీన్, పోలవరం ఎస్సీ సెల్ క్లస్టర్ ఇంచార్జ్ బచ్చల వెంకటేశ్వర రావు, ఎస్.వి.పి.కె.హెచ్. రమేష్, లవంకుల శ్రీరంగా, లవంకుల శ్రీరంగా వర ప్రసాద్, పూసం అంజిబాబు, కురసం రామచంద్ర రావు, తాటి రాము, బీరం బాబులు, సాయిల ప్రసాద్, బీరం సాయి, వంకాయిల త్రిమూర్తులు, సాధానాల జగదీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామ మున్సిపల్ పీఠంపై కూటమి ధీమా..

ఆఖరి రోజు హోరెత్తిన ప్రచారం.ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని ,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కూటమి అభ్యర్థులతో కలిసి విస్తృత పర్యటన

నందిగామ అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ అభ్యర్థుల తరఫున విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవి. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పొరుగండి నరసింహారావు తదితర కూటమి నాయకులతో కలిసి చివరి రోజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం, కూటమి నాయకత్వం సమన్వయంతో పనిచేయడం అవసరమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం. చేయబోతున్నాం

నందిగామ అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సౌమ్య గారు వివరించారు. పనిచేసి ప్రజల ముందుకు వచ్చి తమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నికతో పాటు కౌన్సిలర్ ఎన్నికల గుర్తులపై కూడా అభ్యర్థులు, నాయకులు ప్రజలకు తమ పార్టీ అభ్యర్థుల గుర్తులను వివరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు సైకిల్ గుర్తు, జనసేన అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తుతో పాటు సైకిల్ గుర్తు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు కమలం గుర్తుతో పాటు సైకిల్ గుర్తుకు సంబంధించిన ఎన్నికల ప్రచార వివరాలను తెలియజేశారు.

నందిగామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్యం, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం వంటి అంశాలపై కూటమి నాయకులు తమ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు.ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా కూటమి నాయకులు, అభ్యర్థులు తమ తమ వార్డుల్లో ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. మున్సిపల్ పీఠం సాధనపై కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేయగా, నందిగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై పట్టణవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠ నెలకొంది.







ఎల్ నినో పేరిట 'బియ్యం మాఫియా'

ఆకాశాన్ని తాకిన బియ్యం ధరలు..



దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజా వీక్షణం

ఎల్ నీనో పేరిట బియ్యం మాఫియా దోపిడీ... నింగినంటిన ధరలు.. సామాన్యుల వస్తువైన బియ్యం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాతావరణంలో మార్పులు, 'ఎల్ నినో' ప్రభావం వల్ల భవిష్యత్తులో తీవ్ర కరువు రాబోతోందంటూ బూచిగా చూపిస్తూ బియ్యం మాఫియా అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతకు తెరలేపింది.దళారీలు, కొందరు హోల్‌సేల్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి బియ్యం నిల్వలను దాచిపెడుతూ అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారు. కిలో రూ.95.. బ్యాగ్ రూ.2,700.ఇన్నాళ్లూ సాధారణ కుటుంబాలకు అందుబాటులో ఉన్న బియ్యం ధరలు గత కొన్ని వారాల్లోనే చుక్కలనంటాయి.కిలో బియ్యం: గతంలో రూ.50 నుంచి రూ.60 మధ్య లభించిన సన్న బియ్యం, ప్రస్తుతం ఏకంగా రూ.95 వరకు విక్రయిస్తున్నారు.25 కిలోల బ్యాగ్: రూ.1,600 నుంచి రూ.1,800 ఉండాల్సిన 25 కిలోల బియ్యం బస్తా ధర ఇప్పుడు ఏకంగా రూ.2,700కు చేరింది. మూడు నెలల వ్యవధిలోనే బియ్యం ధరలు 30% నుండి 40% పైగా పెరగడం వల్ల సామాన్యుడి నెలవారీ బడ్జెట్ తలకిందులైంది. "కూలి పని చేసి సంపాదించే డబ్బులన్నీ కేవలం బియ్యం కొనడానికే సరిపోతే, ఇక కుటుంబాన్ని ఎలా గడపాలి?" అని దిగువ మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది...??నిజానికి రాష్ట్రంలో వరి దిగుబడికి ఎలాంటి లోటూ లేకపోయినా, రాబోయే సీజన్లలో దిగుబడి తగ్గుతుందనే పుకార్లను వ్యాప్తి చేసి గోదాముల్లో లక్షల టన్నుల బియ్యాన్ని బ్లాక్ చేస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం సేకరించిన సిండికేట్ వ్యాపారులు, మార్కెట్లో మాత్రం వినియోగదారులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు.ఈ కష్ట కాలంలో ప్రజల పాలిట శాపంగా మారిన బియ్యం మాఫియాపై ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా ధాన్యం, బియ్యం నిల్వ ఉంచే గోదాములపై పౌరసరఫరాల శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.మరోవైపు, బియ్యం అక్రమ నిల్వలు సృష్టించి కృత్రిమ కొరత పెంచే రైస్ మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా ప్రత్యేక సేల్స్ కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరలకే బియ్యం అందించే దిశగా చర్యలు చేపడుతోంది.

నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావుకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదుల మద్దతు

నందిగామ. అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీకి సంఘీభావం తెలిపారు.న్యాయవాదుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ టీమ్ సభ్యులు చల్లా బ్రహ్మేశ్వరరావుకు తమ మద్దతును తెలియజేశారు. న్యాయవాదుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

పాదయాత్ర చేపట్టిన యువకుడు చిన్న నరసింహ ను అభినందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్..

దేవరకద్ర అక్టోబర్ 30 ప్రజావి క్షణం

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల మరదలని గురకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు కేసీఆర్, మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేపట్టాడు. చిన్న నరసింహులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.కేసీఆర్ మీద ప్రేమతో,ఆయన పాలన మళ్ళీ కోరుకుంటూ కాలి నడకన వెళ్లాలనే సంకల్పం అని ఆయన అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అభిమానం వెల్లువెత్తుతున్నదనీ ఆయన తిరిగి సీఎం కావాలనే ఆకాంక్ష రోజురోజుకూ అందరిలోనూ బలపడుతున్నదన్నారు. ఆయన వెంబడి పరమేష్, కొండల్, కురుమూర్తి, తదితరులు ఉన్నారు.





ప్రజావీక్షణం
దినపత్రిక

నందిగామ మున్సిపల్ పీఠంపై కూటమి ధీమా..

-ఆఖరి రోజు హోరెత్తిన ప్రచారం.

-ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని ,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

-కూటమి అభ్యర్థులతో కలిసి విస్తృత పర్యటన

నందిగామ అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ అభ్యర్థుల తరఫున విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్,జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ తంబాలపల్లి రమాదేవి. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పొరుగండి నరసింహారావు తదితర కూటమి నాయకులతో కలిసి చివరి రోజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం, రాష్ట్రం, కూటమి నాయకత్వం సమన్వయంతో పనిచేయడం అవసరమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం. చేయబోతున్నాం

నందిగామ అభివృద్ధి కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సౌమ్య గారు వివరించారు. పనిచేసి ప్రజల ముందుకు వచ్చి తమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నికతో పాటు కౌన్సిలర్ ఎన్నికల గుర్తులపై కూడా అభ్యర్థులు, నాయకులు ప్రజలకు తమ పార్టీ అభ్యర్థుల గుర్తులను వివరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు సైకిల్ గుర్తు, జనసేన అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తుతో పాటు సైకిల్ గుర్తు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు కమలం గుర్తుతో పాటు సైకిల్ గుర్తుకు సంబంధించిన ఎన్నికల ప్రచార వివరాలను తెలియజేశారు.నందిగామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్యం, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడం వంటి అంశాలపై కూటమి నాయకులు తమ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు.ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా కూటమి నాయకులు, అభ్యర్థులు తమ తమ వార్డుల్లో ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముగించారు. మున్సిపల్ పీఠం సాధనపై కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేయగా, నందిగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై పట్టణవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠ నెలకొంది.

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా, ఐక్యంగా కృషి చేయాలి: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





- జీలుగుమిల్లి మండలంలో జోరుగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం.. ఉత్సాహంగా పాల్గొన్న కూటమి శ్రేణులు!

- గ్రామాల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే కూటమి విజయం తప్పనిసరి: ఎమ్మెల్యే స్పష్టీకరణ

జీలుగుమిల్లి అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

పోలవరం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ఎన్నికల సమరంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇందులో భాగంగా జీలుగుమిల్లి మండలంలో పోలవరం నియోజకవర్గం యువ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పర్యటించి, రాజకీయ మరియు సామాజిక వర్గాలను కలుపుకుంటూ ముందుకు వెళ్తున్నారు.మొదటగా జీలుగుమిల్లి మండలంలో గౌడ సంఘం నాయకులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, గెలుపునకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం జీలుగుమిల్లి, పి. రాజవరం గ్రామాల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

భారీ విజయం సాధించడమే మన లక్ష్యం:

ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండలం జెడ్పీటీసీ అభ్యర్థి కుంజా నాగమణి, జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, మరియు తాటియాకులగూడెం ఎంపీటీసీ అభ్యర్థిని జాస్తి హేమల అఖండ విజయానికి కూటమి నాయకులు, జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు అందరూ ఎలాంటి విభేదాలు లేకుండా సమిష్టిగా, సైనికులా పనిచేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త బాధ్యతగా భావించి ఓటర్లను చైతన్యం చేయాలని కోరారు.

గ్రామాల్లో వేగంగా అభివృద్ధి :

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధులు గ్రామాలకు మరింత వేగంగా చేరుతాయని, అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ప్రజల సంక్షేమం, గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తమ సంపూర్ణ మద్దతును అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటి ప్రచారంతో హోరెత్తిన పల్లెలు:

సమావేశాల అనంతరం జీలుగుమిల్లి, పి. రాజవరం గ్రామాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా ఇంటింటికీ తిరిగారు. ప్రతీ గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. కూటమి అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు జోరుగా సాగించిన ఈ ప్రచారం గ్రామంలో పండగ వాతావరణాన్ని తలపించింది. ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనగు రవి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, ప్రముఖులు రూపా సత్యనారాయణ, కోలా మధు, చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి శ్రీనివాస్, కూరం వెంకటేష్, ఉలవల శివ, నరేంద్ర, ఉలవల ముత్యం, కొప్పుల కృష్ణమోహన్, చిట్టిబొమ్మ సతీష్, కక్కిరాల మురళి, మధు, జాస్తి సత్యనారాయణ, గుడిపాటి పుల్లారావు, సూరిశెట్టి మహేష్ తదితర కూటమి నాయకులు, హౌరాహౌరీగా ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రచారాన్ని విజయవంతం చేశారు.







టి ఎ. నరసాపురంలో హోరెత్తుతున్న కూటమి ప్రచారం...

భారీ మెజారిటీతో గెలుపు మాదే!



-ముమ్మరంగా సాగుతున్న టీడీపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

- జడ్పీటీసీ అభ్యర్థి కూరపాటి సుజాత, ఎంపీటీసీ అభ్యర్థులు శీలం వెంకటేశ్వర రావు, బైగాని సత్యవతిల భారీ మెజారిటీ గెలుపు ఖాయం!

-యువత, మహిళలు, పెద్దల భాగస్వామ్యంతో పండుగలా మారుతున్న ఇంటింటి ప్రచారం ---

-ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు వివరిస్తూ ఓటర్ల ముందుకు అభ్యర్థులు--

- మండల కేంద్రంలో జోరుగా కూటమి హవా...

-ప్రత్యర్థులకు ఊపందుకున్న వణుకు

టి నర్సాపురం అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని టి. నరసాపురం మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది . కూటమి బలపరిచిన అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా సాగుతున్న ఈ ప్రచారంలో యువత, మహిళలు, పెద్దలు అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున కదలివచ్చి ప్రచారాన్ని విజయవంతం చేస్తున్నారు. మండలంలోని ప్రతి వీధి, ప్రతీ గడప కూటమి శ్రేణుల నామస్మరణతో మార్మోగుతుండగా, ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన కూటమి క్యాడర్‌లో జోష్ నింపుతోంది. ఘన విజయం సాధించి, విజయ తిలకం దిద్దేందుకు సన్నద్ధమవుతున్న ప్రజలుకూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి స్థానిక ప్రజలంతా ఏకతాటిపైకి వస్తున్నారని నాయకులు స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా నాయకులు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. తాము చేస్తున్న సంక్షేమ పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని, అందుకే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి అభ్యర్థుల గెలుపునకు మద్దతు తెలుపుతున్నారని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బరిలో నిలిచిన ప్రతిష్టాత్మక టీడీపీ అభ్యర్థులు వీరే: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి నాయకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మండల కేంద్రంలో కూటమి (టీడీపీ) తరఫున బరిలో నిలిచి, ప్రచారంలో దూసుకుపోతున్న ప్రధాన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి:జడ్పీటీసీ అభ్యర్థి: కూరపాటి సుజాత, ఎంపీటీసీ-2 అభ్యర్థి: శీలం వెంకటేశ్వర రావు,ఎంపీటీసీ -1 అభ్యర్థి: బైగాని సత్యవతి

ఈ ముగ్గురు కూటమి లో ఉన్న టీడీపీ అభ్యర్థులు తమ ప్రత్యర్థులకంటే ఎంతో ముందంజలో ఉంటూ, శుక్రవారం ఉదయం నుంచే గ్రామాల్లో జోరుగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు."ఇది కూటమి గెలుపు కాదు, ప్రజల గెలుపు!" అంటూ ప్రచార హోరులో భాగంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ... "ఈ ఎన్నికల్లో మా అభ్యర్థుల విజయం లాంఛనప్రాయమే. ఇది కేవలం రాజకీయ పార్టీల గెలుపు కాదు, టి. నరసాపురం ప్రజల గెలుపు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు, కూటమి పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. భారీ మెజారిటీతో మా అభ్యర్థులను గెలిపించి, మండలంలో కూటమి సత్తా ఏంటో చూపిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.ప్రచార రథాలు, కార్యకర్తల నినాదాలు, జెండాల రెపరెపలతో టి. నరసాపురం మండల కేంద్రం ఎన్నికల రణరంగంగా, పండుగ వాతావరణాన్ని తలపించేలా మారింది.

నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

సందీప్ -- హర్షతి జంటకు శుభాకాంక్షలు

పటాన్‌చెరు, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు సందీప్, హర్షతి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాద్రి పృథ్వీరాజ్ హాజరై సందీప్, హర్షతి జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన జంట వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ప్రేమానురాగాలతో నిండాలని ఆకాంక్షించారు. వేడుకలో రాష్ట్రస్థాయి నాయకులు, అధికారులు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
31 శనివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in

నిజాయితీగా పనిచేసే విలేకరికి ఆకలి.

అక్రమాలకు పాల్పడేవారికి సన్మానాలా? ఇదేనా సమాజం తీరు.

న్యాయవాది కురగంటి రాంబాబు



నందిగామ అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, అన్యాయాలను ప్రశ్నిస్తూ, సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే నిజాయితీగల విలేకరులను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. కానీ నేడు కొన్నిచోట్ల నిజాయితీగా పనిచేసే విలేకరులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే, జర్నలిజం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొనే కొందరికి అధిక ప్రాధాన్యత లభించడం ఆందోళనకరమని న్యాయవాది కురగంటి రాంబాబు పేర్కొన్నారు.జేబులో డబ్బులు లేకపోయినా, ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి క్షేత్రస్థాయిలో తిరుగుతూ వార్తలు సేకరించే విలేకరులు ఎంతోమంది ఉన్నారు. పాత బైక్‌పై ప్రయాణిస్తూ, కనీస సౌకర్యాలు లేకపోయినా ప్రజల గొంతుకగా నిలుస్తూ, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లే వారు సమాజానికి ఎంతో అవసరం. వారి ఆర్థిక పరిస్థితిని చూసి వారి వృత్తిని, సేవలను తక్కువగా అంచనా వేయడం సరైన పద్ధతి కాదు.నిజాన్ని రాసే కలానికి అండగా నిలవాల్సిన సమాజం.ఆ కలాన్నే బలహీనపరిస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అవినీతిని ప్రశ్నించడం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జర్నలిజం యొక్క ప్రధాన లక్ష్యాలు. అలాంటి బాధ్యతాయుతమైన పాత్ర పోషించే విలేకరులకు సమాజం నుంచి ప్రోత్సాహం, గౌరవం, భరోసా లభించాలి..అదే సమయంలో, జర్నలిజం ముసుగులో అధికారులను బెదిరించడం, అక్రమంగా డబ్బులు వసూలు చేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే, వాటిని తీవ్రంగా పరిగణించాలి. అయితే ఆరోపణలు ఎదుర్కొనే ప్రతి ఒక్కరినీ విచారణ లేకుండానే దోషులుగా చిత్రీకరించకూడదు. ఆరోపణలపై చట్టబద్ధమైన విచారణ జరగాలి. నిజాయితీగా పనిచేసేవారికి, వృత్తి ముసుగులో అక్రమాలకు పాల్పడేవారికి మధ్య స్పష్టమైన తేడాను సమాజం గుర్తించాలి.
విలేకరి విలువ అతని వద్ద ఉన్న డబ్బుతోనో, వాహనంతోనో, పలుకుబడితోనో నిర్ణయించకూడదు. అతను సమాజానికి అందిస్తున్న సేవ, వార్తల్లో చూపిస్తున్న నిష్పాక్షికత, ప్రజల పట్ల ఉన్న బాధ్యత, నిజం పట్ల ఉన్న నిబద్ధత ఆధారంగా నిర్ణయించాలి. సన్మానాలు, పురస్కారాలు కూడా వ్యక్తిగత పరిచయాలకు లేదా ఆర్థిక పలుకుబడికి కాకుండా వృత్తి నిబద్ధతకు, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ అందించాలి.నిజాయితీగల విలేకరి ఆకలితో ఉండటం, ప్రజలను మోసం చేసే వ్యక్తి పలుకుబడితో ఎదగడం ఏ సమాజానికీ గర్వకారణం కాదు. ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులను ఆదుకోవడం, వారి భద్రతకు భరోసా కల్పించడం, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, మీడియా సంస్థలు, పౌర సమాజం బాధ్యతగా గుర్తించాలి.
ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలు బలంగా ఉన్నప్పుడే వ్యవస్థలు బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. అందుకే వ్యక్తుల ఆర్థిక స్థితిని చూసి కాకుండా వారి నిజాయితీని చూసి గౌరవించాలి. అక్రమాలకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలి. ప్రజల కోసం పనిచేసే నిజమైన విలేకరులకు అండగా నిలవాలి.డబ్బుకు కాదు.. నిజాయితీకి విలువ ఇవ్వాలి. పలుకుబడికి కాదు.. ప్రజాసేవకు పట్టం కట్టాలి. అప్పుడే జర్నలిజం గౌరవం నిలుస్తుంది, సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది.
న్యాయవాది కురగంటి రాంబాబు

కరువు ముప్పు తొలగి..

సమృద్ధిగా వర్షాలు కురవాలని బొల్లారం ప్రజల ఆకాంక్ష!

పటాన్ చేరు అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

బొల్లారం డివిజన్ పరిధిలో ఇటీవల కురిసిన వర్షంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక దేశ వ్యాప్తంగా నీటి కొరత ఏర్పడుతుందేమోనని ఆందోళన చెందుతున్న తరుణంలో వరుణుడి కరుణతో వర్షం కురవడం కొంత ఊరటనిచ్చింది. ఇలాగే రానున్న రోజుల్లో కూడా సమృద్ధిగా వర్షాలు కురిసి కరువు ముప్పు తొలగిపోవాలని, చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం

-జెడ్పీ ఉన్నత పాఠశాలలో పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్‌రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రం

-నామినేషన్ల స్వీకరణకు 12 కేంద్రాల ఎంపిక

-తాడేపల్లిగూడెం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 30 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేశామని మున్సిపల్ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. ఏసుబాబు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జెడ్పీ ఉన్నత పాఠశాలను ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్‌రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.నామినేషన్ల స్వీకరణకు పట్టణంలో మొత్తం 12 కేంద్రాలను ఎంపిక చేశామని తెలిపారు. వీటిలో మున్సిపల్ కార్యాలయంలో ఒకటి, శేషమహల్ థియేటర్ వెనుక ఉన్న సచివాలయాల వద్ద నాలుగు, బి.ఆర్. మార్కెట్ సచివాలయాల వద్ద నాలుగు, ఇండోర్ స్టేడియం వద్ద మూడు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఈ 12 కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీ బాబు, మున్సిపల్ ఇంజినీర్ వై. వెంకట రమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.





మండల ప్రగతికి పరిమి రవికుమార్‌ను గెలిపించాలి

-టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గౌరెల శ్రీధర్

-జగ్గన్నపేట, వెంకట్రామన్నగూడెం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా పరిమి రవికుమార్

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 30 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ఎంపీటీసీ అభ్యర్థి పరిమి రవికుమార్‌కు ప్రజలు మద్దతుగా నిలిచి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గౌరెల శ్రీధర్ కోరారు. ఎంపీటీసీగా గెలిపిస్తే మండల పరిషత్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వెంకట్రామన్నగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
జగ్గన్నపేట, వెంకట్రామన్నగూడెం గ్రామాల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిమి రవికుమార్‌కు గ్రామస్థులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని శ్రీధర్ విజ్ఞప్తి చేశారు. గతంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ఈ రెండు గ్రామాల అభివృద్ధిపై రవికుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపించారని గుర్తుచేశారు. అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజుతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జీ) నాయకత్వంలో రవికుమార్ మండల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తారని పేర్కొన్నారు. రెండు గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆయనకు అండగా నిలవాలని కోరారు. కూటమి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, స్థానికంగా కూడా అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
జగ్గన్నపేట, వెంకట్రామన్నగూడెం గ్రామాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఎంపీటీసీ అభ్యర్థి పరిమి రవికుమార్ తెలిపారు. గతంలో ఈ గ్రామాల్లో సీసీ రహదారులు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలను కల్పించామని గుర్తుచేశారు. మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.ప్రస్తుతం గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తుచేసుకోవడం, తమను సొంత మనుషులుగా భావించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పారు. సొంత గ్రామం, ఇతర గ్రామాలు అనే తేడా లేకుండా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. జగ్గన్నపేట, వెంకట్రామన్నగూడెం గ్రామాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెదతాడేపల్లి మాజీ సర్పంచి పోతుల అన్నవరం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావుకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదుల మద్దతు

నందిగామ. అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీకి సంఘీభావం తెలిపారు.న్యాయవాదుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ టీమ్ సభ్యులు చల్లా బ్రహ్మేశ్వరరావుకు తమ మద్దతును తెలియజేశారు. న్యాయవాదుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



మూకమామిడిలో ఇంకుడు గుంతల పరిశీలన..

నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు!

- సర్పంచ్‌కు స్పష్టం చేసిన జిల్లా సీఈవో రవీంద్ర ప్రసాద్

- క్షేత్రస్థాయిలో విబిజి రామ్ జి పథకం పనుల పరిశీలన

ములకలపల్లి, అక్టోబర్ 30:(ప్రజా వీక్షణం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీలో శుక్రవారం జిల్లా సీఈవో రవీంద్ర ప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో విబిజి రామ్ జి పథకం కింద నిర్మించిన ఇంకుడు గుంతలను (సోక్ పిట్స్) ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మిని ఆయన ఆదేశించారు. గుంతల నిర్మాణ తీరును, వాటి వినియోగాన్ని స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సీఈవో రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల ఏర్పాటు వల్ల గ్రామాల్లో మురుగు నీటి సమస్య పూర్తిగా తొలగిపోవడంతో పాటు, భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. నిర్మించిన ప్రతి గుంత అత్యంత నాణ్యతతో ఉండేలా చూడాలని, తక్షణమే జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇదే సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులతో పాటు ఉపాధి హామీ పనుల వివరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్, విబిజి రామ్ జి సిబ్బంది గడ్డం వెంకటేష్, మడివి కుమారి, ఉపాధి హామీ మరియు పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



GENERAL NEWS
31 శనివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలకు అవగాహన..

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

వీరులపాడు, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు ఎన్టీఆర్ రూరల్ డీసీపీ శ్రీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వీరులపాడు మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరులో పోలీసులు కవాతు నిర్వహించారు.

ఎన్నికల నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దనే సందేశాన్ని పోలీసుల కవాతు ద్వారా అందించారు.

ఈ కార్యక్రమంలో నందిగామ ఏసీపీ చలసాని శ్రీనివాస్, నందిగామ రూరల్ సీఐ వై.వి.ఎల్. నాయుడు, కంచికచర్ల పోలీస్‌స్టేషన్‌కు చెందిన ముగ్గురు ఎస్సైలు, వీరులపాడు, చందర్లపాడు ఎస్సైలు పాల్గొన్నారు. సుమారు 100 మంది సర్కిల్ పోలీసు సిబ్బంది, క్యూఆర్‌టీ సిబ్బందితో కలిసి గ్రామాల్లో కవాతు నిర్వహించారు.







ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

చిన్నతాడేపల్లిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు ప్రజలను కోరారు. తాడేపల్లిగూడెం మండలంలోని చినతాడేపల్లి గ్రామంలోనవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి పర్యటిస్తూ వైఎస్సార్‌సీపీ తాడేపల్లిగూడెం జడ్పీటీసీ అభ్యర్థి సబ్బితి చిన్నమ్మ, చిన తాడేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి కాసాని లలిత భ్రమరాంబలకు మద్దతుగా ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గతంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఏలూరు జిల్లాలో జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం!

-అప్పలరాజుగూడెం ఎంపీటీసీ అభ్యర్థిగా పరిమి ధనలక్ష్మి పోటీ

-భారీ మెజారిటీతో గెలిపించాలని కూటమి సీనియర్ నాయకులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి పిలుపులి

టీ. నరసాపురం /అప్పలరాజుగూడెం అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని టి. నరసాపురం మండలం, అప్పలరాజుగూడెం పంచాయతీలో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) స్థానిక సంస్థల ఎన్నికల పోరులో భాగంగా అప్పలరాజుగూడెం పంచాయతీ పరిధిలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పరిమి ధనలక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ కూటమి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి సీనియర్ నాయకులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను, గ్రామీణాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అప్పలరాజుగూడెం పంచాయతీ సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే, స్థానిక సంస్థల్లో కూటమి బలపడటం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పరిమి ధనలక్ష్మిని గెలిపించడం ద్వారా గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చుకోవచ్చని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ మరింత వేగంగా చేరవేయవచ్చని పేర్కొన్నారు.ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న తరుణంలో కూటమి శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. పరిమి ధనలక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఏలూరు జిల్లాలో కూటమి సత్తా ఏంటో నిరూపించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ఎంపీటీసీ అభ్యర్థి పరిమి ధనలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళలు మరియు వందలాదిగా కూటమి కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచార సభ ప్రాంతం అంతా 'జై తెలుగుదేశం', 'కూటమి వర్ధిల్లాలి' నినాదాలతో మార్మోగింది.

ఆదివాసీల హక్కులను గౌరవించాలి.. అడవుల సంరక్షణ అందరి బాధ్యత..

తుడుందెబ్బ ముఖ్య నాయకులతో జిల్లా అటవీ అధికారిణి (డి ఎఫ్ ఓ) సమావేశం..



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ జిల్లా కార్యాలయంలో డీఎఫ్ఓ బాలమణి తో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ శాఖ నిబంధనలు, ఆదివాసీల హక్కులు, ఎదురవుతున్న క్షేత్రస్థాయి సమస్యలు, అటవీ సంరక్షణపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు.ఆదివాసీల చట్టాలను గౌరవించాలి తుడుందెబ్బ నాయకుల స్పష్టీకరణ ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ పలు కీలక అంశాలను డీఎఫ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. చట్టాల అమలు: ఏజెన్సీ ప్రాంతాలలో అటవీ శాఖ అధికారులు 1/70 చట్టం, పెసా (పీఈఎస్ఏ) చట్ట నిబంధనలను తప్పనిసరిగా గౌరవించి నడుచుకోవాలి.అభివృద్ధి పనులకు ఆటంకం వద్దు: ఆదివాసీ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నిబంధనల పేరిట అటవీ శాఖ అధికారులు అడ్డుకోవద్దు. సాంప్రదాయాలకు గౌరవం: తరతరాలుగా ప్రకృతిని, అడవులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆదివాసీలను నిబంధనల పేరిట వేధించవద్దు. సంస్కృతి, సాంప్రదాయాలు, దేవుళ్ల పండుగల పూజా కార్యక్రమాలకు అవసరమైన కట్టెలు తెచ్చుకునే విషయంలో ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేయ కూడదు. స్థానికులకే ప్రాధాన్యత: ఏజెన్సీ పరిధిలోని అటవీ శాఖ నియామకాలు, కాంట్రాక్టు పనుల్లో స్థానిక ఏజెన్సీ ఆదివాసీలకే పూర్తి ప్రాధాన్యత కల్పించాలి.ఆదివాసీ ప్రజలకు అన్యాయం జరగనంత కాలం అటవీ పరిరక్షణలో అటవీ శాఖ అధికారులకు తుడుందెబ్బ సంపూర్ణ సహకారం అందిస్తుందని, అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని స్పష్టం చేశారు.సాంప్రదాయాలకు అడ్డంకులు ఉండవు.. అటవీ సంపద దుర్వినియోగం చేయవద్దు: డీఎఫ్ఓ బాలమణితుడుందెబ్బ నాయకుల విజ్ఞప్తులపై డీఎఫ్ఓ శ్రీమతి బాలమణి సానుకూలంగా స్పందిస్తూ భరోసా కల్పించారు:ఆదివాసీల సంస్కృతి, ఆచార వ్యవహారాలు, పండుగల విశిష్టత తమకు తెలుసని, దైవ కార్యక్రమాలకు అవసరమైన కట్టెలను వినియోగించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.వెదురు బొంగులను శాస్త్రీయ పద్ధతిలో కత్తిరించడం వల్ల నాలుగు రెట్లు అధికంగా గింజలు, ఉత్పత్తులు పెరుగుతాయని, అయితే ఇదంతా నిర్దేశిత పరిమితి మేరకే జరగాలని సూచించారు.అటవీ సంపదను స్వార్థ ప్రయోజనాలకు, వ్యాపార కార్యకలాపాలకు తరలించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

క్షేత్రస్థాయిలో అటవీ సిబ్బంది వల్ల ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తక్షణమే తన చరవాణి (ఫోన్) ద్వారా సమాచారం అందించవచ్చని, వెంటనే విచారణ చేపట్టి న్యాయం చేస్తామని తెలిపారు.పర్యావరణాన్ని, అడవులను కాపాడటంలో ఆదివాసీలు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు కోట్నాక విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, ముఖ్య సలహాదారు కనక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతీ, ఉపాధ్యక్షులు కొట్నక రాంశావ్, వెడ్మ భగవంత్ రావ్, జిల్లా కార్యదర్శి సిడాం నాగోరావు, లింగపూర్ మండల అధ్యక్షులు పెందోర్ ప్రకాష్, తీర్యాణి మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు రాయ్ సిడాం జంగు, నాయకులు అడ సోమేష్, మడవి పురుషోత్తం, కోట్నాక వినేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
31 శనివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in

కొయ్యలగూడెం మండలం తిమ్మన్నకుంటలో హోరాహోరీగా కూటమి ఎన్నికల ప్రచారం!





-కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

- గ్రామ, మండలాల సర్వతోముఖాభివృద్ధే కూటమి ధ్యేయం: ఏపీ ట్రైకోర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

-తిమ్మన్నకుంటలో ఉత్సాహంగా పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కొయ్యలగూడెం,అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని (పోలవరం నియోజకవర్గం) కొయ్యలగూడెం మండలం తిమ్మన్నకుంట గ్రామంలో కూటమి పార్టీల తరఫున పోటీ చేస్తున్న ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం గ్రామంలో పండగ వాతావరణాన్ని తలపించింది. అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ కూటమి నాయకులు ఊరూవాడా తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ప్రతిష్టాత్మక ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రచారాన్నిహోరెత్తించారు.తిమ్మన్నకుంట గ్రామంలో జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వాడపల్లి రమేష్ అలాగే యర్రంపేట–2 ఎంపీటీసీ అభ్యర్థి బొల్లిపో మరియమ్మలకు గ్రామ ప్రజలు, కూటమి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నాయకులు గ్రామంలోని ప్రతీ వీధిని, గడపను సందర్శించి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ ట్రైకోర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు మరియు పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన పాలనను అందిస్తోందని గుర్తుచేశారు. గ్రామాలు మరియు మండలాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు బలపడినప్పుడే ప్రభుత్వ ఫలాలు అట్టడుగు స్థాయిలోని ప్రతీ పేదవాడికి చేరువవుతాయని, అందుకే కూటమి అభ్యర్థులను గెలిపించి మండల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవడానికి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరుచుకోవడానికి ఈ ఎన్నికల్లో కూటమి హవా కొనసాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, జనసేన పార్టీ అధ్యక్షులు తోట రవి, కూటమి ముఖ్య నాయకులు చొడిపిండి సుబ్రమణ్యం, పారేపల్లి శ్రీనివాస్, మన్నిడి సాయిబాబా, కొండ్రెడ్డి పూర్ణ, కొయ్య బాలకృష్ణ, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, గెడ్డ ప్రకాష్, ఉప్పటి వెంకట్రావు, పారేపల్లి పవన్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు. వీరందరితో పాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఉత్సాహంగా ఈ ప్రచార ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి

నియోజకవర్గంలో 41,566 ఎకరాల్లో వరి పంటకు నష్టం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పంటల వివరాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తీసుకెళ్లారు. నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు శుక్రవారం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మొగల్తూరు గ్రామంలోని హెలిప్యాడ్ వద్ద ఆయన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించారు.తాడేపల్లిగూడెం మండలంలో మొత్తం 29,575 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, 23,515 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. పెంటపాడు మండలంలో 22,564 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, 18,051 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు వివరించారు. రెండు మండలాల్లో కలిపి మొత్తం 52,139 ఎకరాల్లో వరి సాగు చేయగా, 41,566 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ముఖ్యమంత్రికి అందజేసిన నివేదికలో ఎమ్మెల్యే తెలియజేశారు.తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.





గ్రామాల్లో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం..





- నూతిరామన్నపాలెం సహా పలు పంచాయతీల్లో హోరాహోరీగా ఇంటింటా ప్రచారం!

-పల్లెల్లో ఉత్సాహంగా సాగుతున్న కూటమి ఎంపీటీసీ అభ్యర్థుల గడపగడపకూ ప్రచారం

-గ్రామాల సర్వతోముఖాభివృద్ధే కూటమి ధ్యేయం: బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల

-మహిళల మంగళహారతులు, ఘన స్వాగతాలతో మార్మోగుతున్న పల్లెసీమలు

- అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన స్థానిక సమస్యల పరిష్కారానికి అభ్యర్థుల హామీ

బుట్టాయిగూడెం, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం):

రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వేగవంతం అవుతున్న తరుణంలో, స్థానిక పంచాయతీ మరియు ఎంపీటీసీ ఎన్నికల పోరు పల్లెల్లో వేగంగా మారుతోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు హోరాహోరీగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం బుట్టాయిగూడెం మండల పరిధిలోని నూతిరామన్నపాలెం, రవ్వవారిగూడెం, పులిరామన్నగూడెం, కేఆర్ పురం, అచ్చియపాలెం పంచాయతీల పరిధిలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు చేపట్టిన ఎన్నికల ప్రచారం స్థానికంగా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచే అభ్యర్థులు తమ మద్దతుదారులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలు మరియు గూడేల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.ప్రతి గ్రామంలోనూ కూటమి అభ్యర్థులకు స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా మంగళహారతులు పట్టి, తిలకం దిద్ది అభ్యర్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర ఇబ్బందికర అంశాలను ప్రజలు అభ్యర్థుల దృష్టికి తీసుకురాగా.. తాము అధికారంలోకి రాగానే వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని అభ్యర్థులు భరోసా ఇచ్చారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో యావత్ కూటమి శ్రేణులు ఉత్సాహంగా కదిలాయి. నూతిరామన్న పాలెం పంచాయతీ నుంచి కాలుమ్మ్ సరోజ, అచ్చియ పాలెం పంచాయతీ నుంచి కృష్ణవేణి, పులిరామన్న గూడెం పంచాయతీ నుంచి మడకం పాపమ్మ, కేఆర్ పురం పంచాయతీ నుంచి మడకం వీరాస్వామి తదితర ప్రముఖ కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని హోరెత్తించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల ప్రత్యేకంగా పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన ధ్యేయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ సమర్థవంతంగా చేరవేస్తాం. కూటమి విజయంతోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది” అని స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు, యువత మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

నందిగామలో వైఎస్సార్‌సీపీ జోరు..

భారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారానికి ముగింపు.

ప్రజల ఆశీస్సులతో నందిగామ మున్సిపాలిటీపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం: ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

నందిగామ, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం):

నందిగామ పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు, 32 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరె శ్యామల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ, నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజల ఆశీస్సులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి మున్సిపాలిటీపై పార్టీ జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు, పార్టీ శ్రేణుల సమష్టి కృషి తమ అభ్యర్థులకు విజయాన్ని అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారం చివరి రోజున నిర్వహించిన ఈ భారీ ర్యాలీతో నందిగామ పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావుతో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముగించారు.







GENERAL NEWS
31 శనివారం అక్టోబం 2026
12
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

తుఫాను బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

-రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

-తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 30 (ప్రజా వీక్షణం)

అర్నబ్ తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) భరోసా ఇచ్చారు. రైతులెవ్వరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలంలోని నవాబుపాలెం, కొత్తూరు, కృష్ణయ్యపాలెం గ్రామాల్లో తీవ్రంగా దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. తుపాను కారణంగా పంటలకు జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోవడం బాధాకరమన్నారు. ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. రైతులు ధైర్యంగా ఉండాలని, పంట నష్ట వివరాలను సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, ముత్యాల సత్యనారాయణ, మద్దుకూరి ధనరాజ్, పద్మనాభుని మురళి, చుండ్రు రాంబాబు, దేవల సుబ్బారావు, గన్నవరపు రాంకుమార్, ముప్పిడి రమేష్, వెలిగట్ల రాము తదితరులతో పాటు గ్రామ రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం: బయ్యనగూడెం ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం

-మండలంలోని రామానుజపురంలో ఘనంగా 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమం

-దోమల నివారణే లక్ష్యంగా ముందస్తు చర్యలపై అవగాహన

కొయ్యలగూడెం మండలం అక్టోబర్ 30(ప్రజా వీక్షణం)

పరిసరాల పరిశుభ్రత వల్లే ప్రజా ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం మండల పరిధిలోని రామానుజపురం గ్రామంలో 'ఫ్రైడే – డ్రైడే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రతీ శుక్రవారాన్ని 'డ్రై డే'గా పాటించాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపారు.దోమల ద్వారా మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికూన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధుల బారి నుండి రక్షణ పొందడానికి నీటి తొట్టెలు, డ్రమ్ములపై ఖచ్చితంగా మూతలు వేసుకోవాలని సూచించారు. నిల్వ ఉండే నీటిలో మడ్డి ఆయిల్ బాల్స్ వేస్తే దోమలు లార్వా దశలోనే అంతమవుతాయని చెప్పారు. అలాగే, ఇంటి ఆవరణలో వాడి పడేసిన ప్లాస్టిక్ సీసాలు, గ్లాసులు, పాత టైర్లు, కొబ్బరి బొండాలను వెంటనే తొలగించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.కె.చాన్ పాషా, ఎం.ఎల్.హెచ్.పి. బి. యువరాజు, ఏ.ఎన్.ఎం. కె. సంహిత, ఆశా వర్కర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



మా విమర్శ అధికారులపైనే.. ఎమ్మెల్యేపై కాదు!



- ములకలపల్లి మండల సర్వంచుల స్పష్టీకరణ

- తప్పుడు ప్రచారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు

ములకలపల్లి, అక్టోబర్ 30: (ప్రజా వీక్షణం)

గురువారం జరిగిన ములకలపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని సర్పంచులు బహిష్కరించడంపై కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండల సర్పంచులు తీవ్రంగా ఖండించారు. తమ నిరసన ప్రభుత్వానికి లేదా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వ్యతిరేకం కాదని, పూర్తిగా మండల అధికారుల నిర్లక్ష్య వైఖరిపైనేనని వారు తేల్చిచెప్పారు. సర్పంచుల సమస్యలను ఎప్పుడూ పార్టీ కోణంలో చూడొద్దని, కేవలం పంచాయతీల అభివృద్ధి కోణంలో మాత్రమే చూడాలని వారు స్పష్టం చేశారు. ఎంపీడీవో చేస్తున్న తప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కొందరు స్థానిక నాయకులు కావాలని ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని సర్పంచులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచులు మాట్లాడుతూ పలు కీలక అంశాలను వివరంగా వెల్లడించారు. "మేము ప్రభుత్వాన్ని గానీ, అధికార ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారిని గానీ విమర్శించి ఉంటే.. కాంగ్రెస్, వామపక్ష, బీఆర్ఎస్ మరియు ఇండిపెండెంట్ పార్టీలకు చెందిన సర్పంచులు అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఈ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తారా? ఒక్కసారి అందరూ ఆలోచించాలి" అని సర్పంచులు ప్రశ్నించారు. ఈ బహిష్కరణలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారంటే, ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన సమస్య కాదని, పార్టీలకు అతీతంగా పంచాయతీల అభివృద్ధి కోసం ఎదురవుతున్న ఉమ్మడి సమస్య అని స్పష్టమవుతోందని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను తప్పుగా చూపించడం, వారిని పార్టీ వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సరికాదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందరినీ కలుపుకొని పోయే వ్యక్తి అని, ఆయనపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని సర్పంచులు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా, ఎలాంటి పక్షపాతం లేకుండా సర్పంచులందరినీ సమన్వయం చేస్తూ పంచాయతీల అభివృద్ధికి ఆయన అన్ని విధాలుగా సహకరిస్తున్నారు. నియోజకవర్గంలో కొన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాకపోయినా గెలిచిన సర్పంచులను సైతం ఆయన ఎంతో ఆప్యాయంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే చేస్తున్న ఈ అభివృద్ధిని, ఆయన ప్రజాకర్షక విధానాలను ఓర్వలేకనే కొందరు నాయకులు కావాలని మాపై ఎమ్మెల్యే గారికి తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని మేము ఏ విధంగానూ విమర్శించలేదు అని తేల్చిచెప్పారు. సభ్య సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సర్పంచ్‌లకే నేరుగా ఇవ్వాలని, అర్హులైన వాళ్లను మీరే సెలెక్ట్ చేయాలని ఎమ్మెల్యే స్వయంగా ఆదేశాలు జారీ చేశారు. కానీ, మండల ఎంపీడీవో మాత్రం ఆ జాబితాను సర్పంచులకు ఇవ్వకుండా గోప్యంగా ఉంచారు. ఈ విషయంలో మండల ఎంపీడీవోను నిలదీస్తే.. మధ్యలో ఎమ్మెల్యే గారిని లాగి రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసమని సర్పంచులు నిలదీశారు. ఎమ్మెల్యే వ్యక్తిత్వం ఎప్పుడూ అందరికీ సహాయం చేయాలనే గుణంతో కూడుకున్నదని, అలాంటి మంచి వ్యక్తిపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని వారు పునరుద్ఘాటించారు. మా ప్రధాన ప్రశ్నలు మండల అధికారులకే: ఇందిరమ్మ ఇళ్ల లిస్టును నిబంధనల ప్రకారం సర్పంచులకు ఎందుకు ఇవ్వలేదు? 45 రోజుల సమీక్షా సమావేశ నివేదికను సర్పంచులకు ఎందుకు అందించలేదు? గ్రామ పంచాయతీలలో నిధులు జమ అయినా వాటిని డ్రా చేసుకోవడానికి అధికారుల నుంచి ఎందుకు తీవ్రమైన ఆలస్యం జరుగుతోంది? మండల అధికారులు కేవలం కొద్దిమంది నాయకులకు మాత్రమే విలువ ఇస్తూ, ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచులను ఎందుకు లెక్కచేయడం లేదు? ఈ అంశాలపైనే తమ పోరాటం తప్ప, వేరే దురుద్దేశం ఏమీ లేదని సర్పంచులు స్పష్టం చేశారు. అధికారులు చేసిన తప్పులను, పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మధ్యలో ఎమ్మెల్యే గారిని లాగి, ఆయనకు మాపై వ్యతిరేకత వచ్చేలా కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు నింద వేయడం సరికాదని హెచ్చరించారు. దీన్ని ప్రతిపక్ష ఉనికి కోసమో లేక రాజకీయ లబ్ధి కోసమో చేసిందిగా భావించవద్దని కోరారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్ని పంచాయతీలను కలుపుకొని వెళ్తున్నారని, ఆయనపై తమకు పూర్తి గౌరవం ఉందని.. కొందరు కావాలనే ఆయన పేరు చెప్పి తమ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై గ్రామస్తుల తిరుగుబాటు....

వంజరిలో ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకున్న గ్రామస్థులు....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: అక్టోబర్ 30(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని వంజరి గ్రామంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు అనుమానిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ పరిధిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో అప్రమత్తమైన గ్రామస్థులు ట్రాక్టర్‌ను నిలిపివేశారు.గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు.అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



విద్యార్థులకు చేయూత..

ఆవుల యశ్వంత్ జయంతి సందర్భంగా ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం న్యూస్)

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఆరేగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆవుల యశ్వంత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేసి సేవా స్ఫూర్తిని చాటారు.గోదావరిఖనికి చెందిన ఆవుల రవి, ఆవుల పద్మ దంపతుల రెండో కుమారుడు ఆవుల యశ్వంత్ స్మృత్యర్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 102 ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల లోగోతో కూడిన ప్రత్యేక ఫ్లెక్సీని అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆవుల యశ్వంత్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పరిష చంద్రశేఖర్ హాజరయ్యారు. ఉపాధ్యాయులు టి. విజయలక్ష్మి, జిత్తు నాయక్, రౌతు రవి, గ్రామ పెద్దలు బిమన్‌కార్ వసంతరావు, రోహిణి రమణి, బిమన్‌కార్ గణపతి, జాబరీ దేవేందర్, చాప్లే రాజేందర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పురుషోత్తం, దాము, రాజు, సంజీవ్, శ్రీకాంత్, శంకర్, ప్రభాకర్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థుల విద్యకు తోడ్పాటుగా నిర్వహించిన ఈ కార్యక్రమం పాఠశాలలో సేవా స్ఫూర్తిని చాటుతూ అందరి ప్రశంసలు అందుకుంది.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక

చేరవెల్లి ఎంపీటీసీ బరిలో సున్నం మహేష్‌కు ఊపందుకున్న ప్రచారం!



-అభ్యర్థికి వెల్లువెత్తుతున్న ప్రజామద్దతు

-ఏకతాటిపై నిలిచిన గ్రామ పెద్దలు, యువత.. ఘనంగా మద్దతు ప్రకటన

-అభివృద్ధి శంఖం పూరించిన జనసేన నాయకులు, స్థానికులు

చేరవెల్లి, అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం):

కుక్కునూరు మండలం చేరవెల్లిలో ఎంపీటీసీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారుతోంది. హోరాహోరీగా సాగుతున్న ఈ ఎన్నికల నేపథ్యంలో, చేరవెల్లి ఎంపీటీసీ అభ్యర్థి సున్నం మహేష్ వైపు గ్రామ ప్రజలు భారీగా మొగ్గు చూపుతున్నారు. ఆయనకు రోజురోజుకూ మద్దతు పెరుగుతుండటంతో ఎన్నికల బరిలో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సున్నం మహేష్‌కు మద్దతుగా చేరవెల్లి గ్రామ పెద్దలు, యువత అంతా ఒక్కతాటిపై నిలిచారు. ఎన్నికల్లో ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని వారు స్పష్టం చేస్తూ, ఈ మేరకు అధికారికంగా ఆయనకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

ఈ సంఘీభావ కార్యక్రమంలో చేరవెల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అభ్యర్థి సున్నం మహేష్‌కు మద్దతు తెలిపిన వారిలో కుండారమణ, జనసేన గ్రామ నాయకులు గంజి రాంబాబు, నాగిరికంటి ఫణిబాబు, నాగిరికంటి ఏసుబాబు, ఆరెపల్లి శ్రీను, కోపర్రా రమణయ్య, బంజానబోయి ముత్తయ్య, ఎడ్ల వేంకటరమణ, ఆమదాల వెంకయ్య, కడియాల రాము, విలి శెట్టి చింటూ, సున్నం వెంకటేష్, బిట్టా శివ, ఆరెపల్లి వెంకయ్య, కుండా వెంకటరామారావు, మోట్ట చిరంజీవి, కొప్పర బుచ్చిబాబు, గంజి రవిబాబు, గంజి రమణయ్య, జాన్వీర్, కొండ్రు ఆంజనేయులు, పాయం సత్యనారాయణ, చందయ్య, సొడే చిన్నరాజు, కుండా సుబ్బయ్య, కొండ్రు జయరాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. చేరవెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సున్నం మహేష్ గెలుపుతో గ్రామస్థుల సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రతి ఒక్కరూ ఆయన వెంటే నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా శ్రమిస్తామని వారు పునరుద్ఘాటించారు. మరోవైపు చేరవెల్లిలో ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం ఎంతో ఉత్సాహభరితంగా సాగుతోంది. ఎలాంటి ఉద్రిక్తతలకు తావులేకుండా, అత్యంత ప్రశాంత వాతావరణంలో ప్రచారం కొనసాగుతున్నట్లు స్థానికులు వెల్లడించారు. గ్రామ యువత, నాయకులు సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ ప్రచారం అభ్యర్థి సున్నం మహేష్ విజయ అవకాశాలను మరింత సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.

రెబ్బెన లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన లారీ ఓనర్స్ అసోసియేషన్ పాత కార్యవర్గాన్ని రద్దు చేసి, లారీ ఓనర్స్ సభ్యులందరి ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.నూతన కార్యవర్గ వివరాలుప్రెసిడెంట్ గా పత్తి సాగర్. సెక్రెటరీ గా మోడే మనోజ్ కుమార్ గౌడ్.వైస్ ప్రెసిడెంట్ గా చల్లూరి శ్రవణ్ (పాండురంగ్).జాయింట్ సెక్రెటరీగా గాజుల సత్యయ్య.క్యాషియర్ గా రాచకొండ మహేశ్,దెబ్బటి సంజీవ్.బాడీ మెంబర్స్ గాపెట్టం వెంకన్న.ప్రసాద్,వెంకటేశ్, సంపత్,రాజన్న,నాగేందర్,శ్రీకాంత్ ను ఎన్నుకొన్నారు. ఈ నూతన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు మన లారీ ఓనర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం అందరం ఐకమత్యంతో ముందుకు సాగుదాం. లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దాం.ఐకమత్యమే మన బలం అని తెలియచేశారు.



గ్రామ అభివృద్ధియే నా ప్రధాన ధ్యేయం:

కొయ్యలగూడెం వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి పూలపల్లి రవికుమార్

కొయ్యలగూడెం అక్టోబర్ 30, (ప్రజా వీక్షణం):

ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం శ్రమిస్తూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరిస్తానని కొయ్యలగూడెం పట్టణ 2వ సిగ్మెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పూలపల్లి రవికుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో స్థానిక ఎన్నికల ప్రచారం జోరందుకుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం వైయస్సార్‌సీపీ 2వ సిగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి పూలపల్లి రవికుమార్, మాజీ ఎంపీటీసీ గంట శ్రీనివాసరావుతో కలిసి గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ తమ పార్టీ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పూలపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ ఎంపీటీసీ గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే, ప్రజలకు సేవ చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు కడిమి నవీన్, తుర్లపాటి వాసు, చిటికెన నాగార్జున, జినికి కిషోర్, పులపాకుల బన్నీ, ఊసల రాజేష్, దుర్గారావు తదితరులు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేశారు.

సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి..

164వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు ఎన్నికలు నిర్వహించి, ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘంతోనే వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తూ మిల్లు ప్రధాన గేటు ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు 164వ రోజుకు చేరుకున్నాయి.ఈరోజు దీక్షల్లో కూశన రాజన్న, సురేందర్ యాదవ్ కూర్చోగా, వారికి మద్దతుగా జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గుర్తింపు ఎన్నికలు నిర్వహించకుండా యాజమాన్యం కోర్టును ఆశ్రయించి ఎన్నికలకు అడ్డంకులు సృష్టిస్తోందని, లేబర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం సైతం యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా యాజమాన్యం వెంటనే కోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకోవాలని, లేబర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఏకే సింగ్, కో-కన్వీనర్లు మహమ్మద్ షబ్బీర్, శీలం రాజమౌళి, మొగిలి వెంకటేష్, నీలి రాజన్న, కొత్తకొండ రాజేష్, గోలెం వెంకటేష్, ముంజశీ ఆనంద్ కుమార్, అంబాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



సేంద్రియ సాగుతో అధిక ప్రయోజనాలు..

రైతులకు జల్జీవికా అవగాహన.....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: అక్టోబర్ 30 (ప్రజావీక్షణం న్యూస్)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం అశీకోడా గ్రామంలోని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన పంటలను సాగు చేయడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవాలని జల్జీవికా సంస్థ ప్రతినిధులు సూచించారు. అంకోడ గ్రామంలో జల్జీవికా సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, జీవామృతం తయారీ--వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్జీవికా సంస్థ డైరెక్టర్ బొజ్జ పద్మాకర్ సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటలు సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం జీవామృతం తయారీ విధానం, పంటలకు వినియోగించే పద్ధతి, దాని వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఏడీఏ మనోహర్, ఎండీఏ రామకృష్ణ ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయంపై దాని ప్రభావాలను రైతులకు వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరు తడి పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు వ్యవసాయ అధికారులు, జల్జీవికా సభ్యులు సాయి ప్రసన్న, శ్రీనివాస్, కిషోర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వర్షపు నీటి నిల్వకు తక్షణ చర్యలు..

బొల్లారంలో రంగంలోకి హైడ్రా మాన్సూన్ టీమ్!

పటాన్ చేరు : అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం)

బొల్లారం డివిజన్ 272 పరిధిలో కురిసిన వర్షాలకు చిత్తారమ్మ గుడి వద్ద ఐడి ఏ వెళ్లే రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు హైడ్రా మాన్సూన్ టీమ్ చర్యలు చేపట్టింది. డ్రైనేజీ పైకప్పులను తొలగించి, నీరు సాఫీగా వెళ్లేలా అడ్డంకులను తొలగిస్తూ రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని పంపిస్తున్నారు.ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా, వర్షపు నీరు నిల్వ ఉండకుండా సిబ్బంది తక్షణ చర్యలు చేపడుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారుఈ క్రమంలో శానిటైజర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ జోనల్ ఇన్చార్జి ఖాఖీ దత్తు , సర్కిల్ ఇన్చార్జిరాజ ప్రసాద్ , సర్కిల్ ఇన్చార్జి మార్షల్ శివ కుమార్, ఇన్చార్జి సూపర్ వైజర్ శంకర్ మరియు సుధాకర్





అనుమతులు లేని ట్రాక్టర్లకు అధికారుల చెక్....

వంజీరిలో దారికి అడ్డంగా ట్రెంచ్.. అక్రమ రాకపోకలకు బ్రేక్...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి :అక్టోబర్ 30 (ప్రజా వీక్షణం న్యూస్)

కాగజ్‌నగర్ అనుమతులు లేకుండా ట్రాక్టర్ల రాకపోకలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు సమీపంలోని వంజీరి గ్రామం చివర మైసమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్లు వెళ్లే మార్గంలో ట్రెంచ్ తవ్వించి దారిని మూసివేశారు. అనుమతులు లేకుండా ట్రాక్టర్లు అటువైపు వెళ్లకుండా చర్యలు చేపట్టిన అధికారులు.. అక్రమ రవాణాకు అవకాశం లేకుండా మార్గాన్ని పూర్తిగా నిరోధించారు. తహశీల్దార్ మధుకర్, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ కుమార్ కలిసి ఈ చర్యలు చేపట్టారు. అనుమతులు లేకుండా ట్రాక్టర్ల రాకపోకలు సాగకుండా అధికారులు తీసుకున్న చర్యపై స్థానికంగా చర్చ జరుగుతోంది. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

